Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SRIVASTASA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 167 విశాఖపట్నం, 13 ఏప్రిల్ 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## శారదా పీఠం ఆధ్వర్యంలో రాజ శ్యామలా అమ్మవారి ఆలయం నిర్మాణం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదా పీఠం అధ్వర్యంలో కోకాపేటలో అంగరంగ వైభవంగా నిర్మిస్తున్న శ్రీ శారదా స్వరూప రాజ శ్యామలా అమ్మవారి ఆలయంలో గర్భన్యాసం (పేకా స్థాపన) కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ నిర్మాణానికి అతి ముఖ్యమైన ఈ ప్రక్రియ సనాతన సాంప్రదాయ పద్ధతిలో విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన జగద్గురు సన్నిధిని ప్రారంభించారు. వాస్తు హెరీమాలు, పూర్ణాహుతి, గో పూజ చేసిన అనంతరం మహాస్వామి వారు

(మిగతా 2లో)

## బుజ్జగింపు రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్ : మోదీ

కశ్మీర్: బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా నిలిచిందని ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ "నవరాత్రుల సందర్భంగా ఇండియా కూటమి నేతలు మాంసాహారం తీసుకుంటారు.

కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనేది బీజేపీ తీసుకున్న అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయం. ఇది అందరికీ సమాన రాజ్యాంగ హక్కులను కల్పిస్తుంది. ఇండియా కూటమి భారత సంస్కృతి విస్మరించిన బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. కూటమి నేతలకు ప్రజల మనోభావాలతో పని లేదు. విలువలు పట్టించుకోరు. విభజన రాజకీయాలకు పాల్పడతారు.



అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ప్రతిపక్షాలు దూరంగా ఎందుకున్నాయి.

కాంగ్రెస్ నేతలు ప్రాణ ప్రతిష్ఠను ఎన్నికల కార్యక్రమంగా అభివర్ణించారు. అయితే రామమందిర పోరాట ఉద్యమం 500 ఏళ్లకుపైనే నడిచిందని ఆ పార్టీకి తెలియదా. తమ బుజ్జగింపు రాజకీయాలను కొనసాగించే క్రమంలో ఇండియా కూటమి నేతలు పెద్ద బంగ్లాలలో నివసించారు. కానీ రామ్‌లల్లాను డేరాకి పరిమితం చేశారు. బీజేపీ రాముడికి ప్రపంచమే అబ్బురపడే గుడిని నిర్మించింది.

(మిగతా 2లో)

## ఆ రోజే ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్



దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన విషయం తెలిసిందే.

ఏప్రిల్ 19వ తేదీ నుంచి తొలి విడత పోలింగ్ ప్రారంభమవుతుండగా, జూన్ 04న ఎన్నికల కౌంటింగ్ చేపట్టనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు.

ఇదిలా ఉంటే ఆంధ్ర ప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు.

ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది అని పేర్కొన్నారు. ఏప్రిల్ 26న స్క్రూటినీ జరుగుతుంది. ఏప్రిల్ 29న నామినేషన ఉపసంహరణకు గడువు

(మిగతా 2లో)

## కాంగ్రెస్, వామపక్ష పార్టీల పొత్తు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు రాజకీయాలు కాక రేపుతున్నాయి. అధికార వైసీపీని గద్దె దించి రాక్షస పాలనను అంతమొందించాలనే లక్ష్యంతో టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు ఇప్పటికే కూటమిగా జట్టు కట్టాయి. ఈ క్రమంలో ఏపీలో కాంగ్రెస్, వామపక్ష పార్టీల మధ్య పొత్తు కుదిరింది. పొత్తులో భాగంగా సీపీఎం తరపున ఒక ఎంపీ, 8 మంది ఎమ్మెల్యేలు పోటీ చేసేందుకు కాంగ్రెస్‌తో ఒప్పందం కుదిరింది. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధపడిన స్థితిలో వామపక్షాలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాయి.

అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య, రంపచోడవరంకు లోతా రామారావు, నెల్లూరు సిటీకి మూలం రమేష్, కురుపాం (ఎస్టీ)కి మండంగి రమణ, గాజువాక నుంచి మరడాన జగ్గునాయుడు, విజయవాడ సెంట్రల్‌కు చిగురుపాటి బాబురావు, గన్నవరం నుంచి కళ్లం వెంకటేశ్వరరావు, మంగళగిరికి జొన్నా శివశంకర్ పోటీ చేస్తుండగా పాణ్యం స్థానాన్ని పెండింగ్‌లో ఉంచారు. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య బరిలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం పోరాడేది తమ పార్టీ మాత్రమేనని ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తామంతా కలిసి పోరాటం చేస్తామని వెల్లడించారు. ప్రత్యేక హోదా విషయంలో వైఎస్ జగన్, చంద్రబాబు ఇద్దరూ విఫలమయ్యారని ఘాటుగా విమర్శించారు.

## ఎంసీసీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల కోడ్ నిబంధనలను సక్రమంగా అనుసరించకపోయినా ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని ఎన్నికల అధికారులను జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లిఖార్జున హెచ్చరించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా విధులు కేటాయించిన పీవోలు, ఏపీవోలు తప్పకుండా బాధ్యతలను నిర్వర్తించాలని, తప్పించుకోవడానికి ప్రయత్నించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ శిక్షణ సదస్సులకు హాజరుకావాలని, ప్రతి అంశంపైనా క్షుణ్ణంగా అవగాహన పెంచుకోవాలని, అర్థం కాకపోతే అడిగి తెలుసు కోవాలని సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో పీవో, ఏపీవోల తొలి విడత శిక్షణ శిబిరాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ క్రమంలో విధులు కేటాయించిన సిబ్బందితో, అధికారులతో కాసేపు మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంవోటీలు శిక్షణ అందిస్తున్న తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి, శిక్షణ అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. విధులను అందరూ బాధ్యతగా

(మిగతా 2లో)

## ఆరోగ్యమే మహాభాగ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్యమే మహాభాగ్యం అని వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్ర వారం ఉదయం ఏటీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 57వ వార్డు ఆశవాణి పాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయనం ప్రధానమని కంటి సమస్య విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఆయన రోగులతో మాట్లాడి మందులను అందజేశారు. శిబిరానికి 150 మంది హాజరయ్యి పరీక్షలు నిర్వహించుకోగా 45 మందికి కంటి ఆపరేషన్‌కు సిఫార్సు చేశారు. 55 మందికి కళ్లద్దాలు అందించడం జరుగుతుందిని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముర్రే వాణి నానాజీ, వార్డ్ అధ్యక్షులు పిన్నింటి అప్పలరాజు, వార్డు సీనియర్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెూం ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హెూం ఓటింగ్ విధానంపై ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే వారంతా అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో విధులు నిర్వర్తించనున్న సెక్టోరల్, రూట్ ఆఫీసర్లకు, బీఎల్వోలకు స్థానిక వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో హెూం ఓటింగ్ విధానంపై నిర్వహించిన శిక్షణా శిబిరాన్ని జేసీ శుక్రవారం సందర్శించారు. శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. హెూం ఓటింగ్ పై తొలి నుంచి చివరి వరకు జరిగే అన్ని ప్రక్రియలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయటం, హెూం ఓటింగ్ విధానం, ఇతర ప్రక్రియలపై అనుసరించాల్సిన విధానాలపై ఆయన మార్గనిర్దేశం చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో శిక్షణకు హాజరైన అధికారులు, సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సమధానం ఇస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలో సేవలందించే నోడల్ అధికారులు, ఇతర అధికారులు, సెక్టోరల్, రూట్ అధికారులు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలు విడుదల



అమరావతి, ఏప్రిల్ 12: ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలు 2024, ఏప్రిల్ 12 విడుదల అయ్యాయి. శుక్ర వారం ఉదయం 11 గంటలకు తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరబ్ గౌర్ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. గత కొద్ది రోజులుగా ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్న విద్యార్థుల నిరీక్షణకు తెరపడినట్లైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆయన ఒకేసారి విడుదల చేశారు. ఈ సారి కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. ఏపీ ఇంటర్ 2024 ఫలితాలు ఫస్ట్ ఇయర్‌లో అబ్బాయిలు 64 శాతం, అమ్మాయిలు 71 శాతం ఉత్తీర్ణత పొందారు. సెకండ్ ఇయర్‌లో అబ్బాయిలు 75 శాతం, అమ్మాయిలు 81 శాతం ఉత్తీర్ణత పొందారు.

ఇంటర్ బోర్డ్ కంట్రోలర్ సుబ్బారావు ఇంటర్ పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. 20 రోజుల్లో ఇంటర్ పరీక్షలు వాల్యుయేషన్ పూర్తచేశామని తెలిపారు. 4 లక్షల మంది మొదటి సంవత్సరంలో పరీక్షలు రాసారు. రెండో సంవత్సరంలో 3లక్షల మంది పరీక్షలు రాసారని తెలిపారు. జనరల్లో 78 శాతం మంది పరీక్షలు పాస్ అయ్యారు. ఒకేషన్ లో 38 వేల మంది పరీక్షలు మొదటి సంవత్సరం రాయగా 71 శాతం ఓకేషనల్‌లో పాస్ అయినట్లు తెలిపారు.



## (మొదటి పేజీ తరువాయిలు)

### శారదా పీఠ ఆధ్వర్యంలో రాజ శ్యామలా అమ్మవారి ఆలయం నిర్మాణం

ఉత్తరాధికారితో కలసి భక్త జనుల సమక్షంలో నూతన ఆశ్రమ ప్రవేశం చేశారు. సమస్త జనుల సంక్షేమం ఆకాంక్షిస్తూ నూతన ఆశ్రమంలో శ్రీ శారదా స్వరూప చంద్రమౌళీశ్వర స్వామివారి ఆరాధన చేశారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టం అని ఆనందం వ్యక్తం చేశారు. తరలివచ్చిన అశేష భక్తజనులకు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు అనుగ్రహ భాషణం చేసారు. ఈ పేళాస్థాపన కార్యక్రమం ఆగమ శాస్త్రంలోనూ, శిల్ప శాస్త్రంలోనూ విశిష్టత కలిగి ఉన్నదని అన్నారు. పూర్వీకులు నిర్మించిన దేవాలయములు శక్తి వంతంగా, దేదీప్యమానంగా వెలుగొందడానికి కారణం దైవశక్తి తో బాటు ఈ పేకాస్థాపన ప్రక్రియ కూడా మూల కారణమని స్వామి వారు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఈ గర్భన్యాసం కనుమరుగు అవుతున్నప్పటికీ, ఈ ఆలయ నిర్మాణంలో శాస్త్రోక్తంగా గర్భన్యాసం నిర్వహించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ఈ ఆలయ నిర్మాణం పూర్తి అయి, తెలంగాణా రాష్ట్రానికే తలమానికంగా మారి ఒక దివ్యక్షేత్రంగా వెలుగొందగలదని, అమ్మవారి అనుగ్రహం అందరికీ కలుగుతుందని మహాస్వామి వారు అన్నారు. తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర రావు, NCLT న్యాయమూర్తి బద్రీ నాథ్ ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమం ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.

### బుజ్జగింపు రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్ : మోదీ

**లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన మనీష్ సిసోడియా**

దశాబ్దాల తర్వాత కశ్మీర్‌లో ఎన్నికలకు ముందు తీవ్రవాదం, బంద్‌లు, రాళ్ల దాడులు, సరిహద్దు ఘర్షణలు వంటి సమస్యలు తలెత్తకపోవడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో చాలా అభివృద్ధి పనులు చేశాం. విపక్షాలకు ఈ ప్రాంతాభివృద్ధిపై పట్టింపులేదు. ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించే అవకాశం లభించింది. ఐఐఎం, ఐఐటీ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు పునాది పడింది. అవినీతి నిర్మూలన జరిగింది" అని మోదీ పేర్కొన్నారు.

### ఆ రోజే ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్

ఉంటుంది అని తెలిపారు.

మే 13న రాష్ట్రంలో పారదర్శకంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం' అని నెల్లూరు పర్యటనలో ముకేశ్ కుమార్ మీనా వ్యాఖ్యానించారు.

### ఎంసీసీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నిర్వర్తించాలని, నిర్లిప్తత పనికిరాదని హెచ్చరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అధికారులకు వారి అర్హతల మేరకు పీవో, ఏపీవో విధులు కేటాయించామని అందరూ తప్పకుండా హాజరై వారి విధులను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ సదస్సులకు సమయానికి విచ్చేసి అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఈవీఎంల వినియోగం, మాక్ పోలింగ్, ఇతర సాంకతిక అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రధానంగా పీవో పాత్ర చాలా కీలకమని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని పీవోలకు సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పూర్తిగా తెలుసుకొని సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎలాంటి సెలవులు పెట్టరాదని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. అందరి సహకారంతో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఓటింగ్ శాతాన్ని 75 నుంచి 80 శాతం వరకు పెంచేందుకు అందరూ తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఉత్తర నియోజకవర్గ ఆర్.వో. అఖిల, పీవోలు, ఏపీవోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన పలువురు వైసీపీ నాయకులు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో అధికార పార్టీ కొత్తూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు సేనాపతి సన్యాసిరావుతో పాటుగా దిమిలి గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నగిరెడ్డి వెంకటరమణలు శుక్ర వారం నాడు అచ్యుతాపురంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో సుందరపు విజయ్ కుమార్ సుమారు 50000 పైచిలుకు ఓట్ల మెజార్టీతో యలమంచిలి శాసన సభ్యులుగా గెలిపించుకొని అధికార పార్టీ ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీతపాలెం బుజ్జి, బొడ్డేటి భాస్కరరావు, ద్వారపురెడ్డి బాపు (బాబ్జి), రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి డ్రీమ్స్ నాయుడు, సీనియర్ నాయకులు పైల రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

శనివారం 13-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

| | |
|---|---|
| తిథి | : శు. పంచమి సా. 04.07 |
| నక్షత్రం | : మృగశిర తె. 05.20 |
| వర్జ్యం | : ఉ. 10.33 ల 12.11 |

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** 32/11 కెవి దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కొత్త ఫీడర్‌కు సంబంధించి లైన్ నిర్వహణ పనులు, మరమ్మత్తుల నిమిత్తం నేడు మధ్యాహ్నం 3 గం॥ల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గం॥ల వరకు యలమంచిలి మండలంలో కొత్తలి, పేరంటాల్లపాలెం, ములకలాపల్లి, మన్యంపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

## పెళ్లి



" నాన్నా ఈ అమ్మాయి ఫోటో నాకు బాగా నచ్చింది అంటూ చేతిలో ఉన్న పది ఫోటోల్లో ఒకటి సెలెక్ట్ చేసి తండ్రి కి చూపించాడు రఘు. ఈ అమ్మాయి బీఎస్సీ బీడీ చదువుకుంది రా మరి నువ్వేమో సాఫ్ట్వేర్ ఇంజనీర్ వి మీ ఇద్దరికీ ఎలా కుదురుతుంది పైగా పిల్ల ఎక్కడో కోనసీమలో ఉంటోంది. లేదు.

నాన్న టీచర్ ఉద్యోగమే బెస్ట్ ఆడవాళ్ళ కి. బోల్డన్ని సెలవులు ఉంటాయి . పైగా టైమింగ్ లు కూడా చాలా సౌకర్యంగా ఉంటాయి. నాకు ఆ కోనసీమ అంటే ఇష్టం. మనం రేపే పెళ్లిచూపులుకి వెళదాం అంటూ తండ్రి రఘురామయ్యని తొందరపెట్టాడు రఘు. రఘురామయ్యగారి భార్యతో ఆలోచించి పెళ్లి చూపులకు వస్తున్నామని పెళ్లికూతురు సీతాదేవి తండ్రి కృష్ణారావు గారికి కబురు పంపారు.

కృష్ణారావు గారు కోనసీమలోని అయినవిల్లి గ్రామంలో సైన్స్ టీచర్ గా పని చేస్తున్నారు. ఆయనకి ఇద్దరు పిల్లలు. కొడుకు కూతురులు ఇద్దరినీ బిఎస్సి బీఈడీ చదివించారు. చాలా సాంప్రదాయమైన కుటుంబం అని మధ్యవర్తుల ద్వారా విని రఘురామయ్య గారు భార్య పెళ్లి కొడుకు ,పెళ్లి కొడుకు చెల్లి హైదరాబాదులో రాత్రి 10 గంటలకు బస్సు ఎక్కి తెల్లవారుజామున నాలుగు గంటలకి రావులపాలెంలో దిగి హొటల్ రూమ్ తీసుకుని కాసేపు ఫ్రెష్ అయిన తర్వాత కార్లో అయినవిల్లి గ్రామం బయలుదేరారు.

ఫలనా రోజున పెళ్లి చూపులకు వస్తున్నామని కృష్ణారావు గారికి ముందుగానే కబురు పంపారు. ఎప్పుడూ కోనసీమ అందాలు పుస్తకాల్లోనూ యూట్యూబ్లోనూ చూడడం తప్పితే ప్రత్యక్షంగా ఎప్పుడూ చూడలేదు రఘు. చుట్టూ అందమైన కొబ్బరి తోటలు పచ్చటి వరి పొలాలు గోదావరి నది ఒడ్డు చల్లటి గాలి అబ్బ స్వర్గంలో ఉన్నట్టుంది అనుకున్నాడు కారులో ప్రయాణిస్తూ. రోడ్లు కూడా చాలా బాగున్నాయి అనుకుంటూ కోనసీమ అందాలను ఆస్వాదిస్తున్న సమయంలోనే పెళ్లి వారి ఇల్లు వచ్చేసింది.

పెళ్లి వారు కారు దిగిన వెంటనే కృష్ణారావు గారి దంపతులు ఎదురు వచ్చి నమస్కారం చేసి కాళ్లు కడుక్కుని లోపలికి రండి అంటూ పెద్ద ఇత్తడి చెంబుతో నీళ్ళు అందించారు. అప్పటికే అక్కడ పెద్ద గంగాళం తోటి నీళ్లు పెట్టి ఉన్నాయి. కాళ్లు కడుగుకున్న తర్వాత లోపలికి తీసుకువెళ్లి మర్యాదగా కుర్చీల్లో కూర్చోబెట్టి మంచినీళ్ల గ్లాస్ అందించారు. ఆ కుర్చీలన్నీ కూడా పాతకాలంనాటి చెక్క కుర్చీలు . మంచినీళ్లు తాగిన తర్వాత ఇల్లు చూద్దాం రండి అంటూ ఇల్లంతా తిప్పి చూపించారు.పెద్ద పెంకిటిల్లు. చుట్టూ అందమైన కొబ్బరి తోట మామిడి మొక్కలు అరటి మొక్కలు అక్కడ లేని మొక్క అంటూ లేదు వెనకాల పశువుల శాల తనకు సొంత వ్యవసాయం ఉందని ఇల్లు తన తండ్రిగారు కట్టారని కృష్ణ రావు గారి మాటల్లో చెప్పారు. అక్కడ వాతావరణం అంతా చూడడానికి చాలా బాగుంది. చల్లటి గాలి. అందమైన ప్రకృతి. మాయా మర్మం లేనటువంటి మాటలు చాలా ఆనందపడ్డాడు పెళ్లి కొడుకు.

ఇంతలో కృష్ణారావు గారి భార్య పెరటి వైపుకు వచ్చి అందరూ ఫలహారం తీసుకుందాం రండి అంటూ మర్యాదగా లోపలికి తీసుకువెళ్లింది. అప్పటికే అక్కడ శుభ్రంగా తుంగ చాపలు పరిచి ఉన్నాయి . ఎదురుగుండా అరిటాకులో కొద్దిగా కారప్పూస మినప సున్ని పాలకోవా పూతరేకు కొద్దిగా వేయించిన అటుకులు వడ్డించి ఉన్నాయి. ఇది టిఫినా లేక భోజనమా అని అనుమానం వచ్చింది పెళ్ళికొడుకు రఘు కి. ఇవన్నీ మేము స్వయంగా ఇంట్లో తయారు చేసుకున్నవి. బజారు వస్తువులు కాదు. అసలు మా ఆయన బజారు వస్తువులు తీసుకురారు పిల్లల్ని తిననివ్వరు. ఆరోగ్య సూత్రాలు బాగా పాటిస్తారు. పైగా సైన్స్ మాస్టారు కదా అంటూ కృష్ణారావు గారి భార్య కొసరి కొసరి వడ్డించింది.

తినకూడదనుకుంటూనే పెళ్ళికొడుకు వాళ్ల మాటలు వింటూ ప్లేటు ఖాళీ చేసేసాడు. చాలా రుచిగా ఉన్నాయి.ఇవి నిజంగా ఇంట్లో తయారు చేసినవే. సాధారణంగా ఎవరైనా పెళ్లిచూపులు అంటే బజార్ నుంచి నాలుగు సీట్లు నాలుగు హాట్లు తెచ్చి పెడతారు. ఎవరు తయారు చేస్తున్నారు ఇలాగా. ఇదివరకు పెళ్లి పెళ్లి చూపులకు వెళ్లిన చోట ఇలాగే కక్కుర్తి పడే ఒకటి రెండు స్వీట్లు తింటే ఆ డాల్డా నోరు పట్టుకుని వదలలేదు. పైగా వారం రోజులు దగ్గు కూడా ఏడిపించింది. ఇంతలో కృష్ణారావు గారి అబ్బాయి ఒక గాజు గ్లాసులో కొబ్బరి బొండం నీళ్లు తీసుకువచ్చి అందరికీ ఇచ్చాడు. ఇవి కూడా మా దొడ్లోవే. వేసవికాలం కదా కాఫీ టీలు ఎందుకని అంటూ మాట పూర్తి చేయలేదు కృష్ణారావు గారు.

ఇంతలో రఘురామయ్య గారు టైం అవుతుంది అమ్మాయిని తీసుకురండి అంటూ అడ గగానే కృష్ణారావు గారు భార్య పెళ్లి కూతుర్ని తీసుకొచ్చి కూర్చోబెట్టారు. నిజానికి సీతాదేవిలాగే ఉంది పెళ్లికూతురు ఆధునికమైన మేకప్ లు ఏమీ లేవు. గోదావరి నీళ్ళల్లాగా ఆ మొహం లో స్వచ్ఛత కనబడింది పెళ్ళికొడుకు కి. ఆమె అలంకరణలో ఎక్కడ ఆధునికత కనబడలేదు. కట్టుబొట్టు అన్ని సాంప్రదాయంగా ఉన్నాయి. అమ్మాయి తోటి మీరేమైనా మాట్లాడతారా అని అడిగారు పెళ్లికూతురు తల్లి. అంగీకారంగా తల ఊపేడు రఘు. ఇద్దరినీ వెంటబెట్టుకుని పెళ్లికూతురు తల్లి పక్క గదిలోకి తీసుకెళ్ళి కూర్చోబెట్టింది.

ఇద్దరి మధ్య మాటలు లేవు చాలాసేపు. ఆఖరికి రఘు ధైర్యం చేసి మీ పేరు ఏమిటి అని పలకరించాడు. సీతాదేవి అని నెమ్మదిగా చెప్పింది. సమాధానంలో ఎక్కడ కరుకుదనం లేదు. నీ పేరేమిటి అని తిరిగి అడగలేదు. అంటే పల్లెటూర్లో పుట్టి పెరిగిన పిల్ల కదా ఎక్కువ భయం అనుకుంటాను అనుకున్నాడు. ఆ అమ్మాయి అడిగిన అడగకపోయినా తన పేరు చేస్తున్న ఉద్యోగం పూర్తి వివరాలు అన్ని చెప్పుకుంటూ వచ్చాడు. మీరేం చేస్తున్నారు అని అడిగారు చివర్లో ఇక్కడ ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తున్నానంటూ చాలా నెమ్మదిగా చెప్పింది. ఇంత నెమ్మదిగా మాట్లాడుతుంది ఏమిటి అసలు ఈ పిల్ల చెప్పిన పాఠాలు విద్యార్థులకు వినపడతాయా వినపడవా అనిపించింది రఘు కి.

పది నిమిషాలు పిచ్చపాటి మాట్లాడుకున్న తర్వాత ఇద్దరు గదిలోంచి బయటకు వచ్చేసారు. బయటకు వచ్చిన తర్వాత తండ్రి చెవిలో తన అంగీకారం తెలియజేశాడు రఘు.

రఘురామయ్య గారు కూడా వారి మర్యాద ఆ ఇంటి వాతావరణం మాటతీరు పెళ్లికూతురు నడవడిక చాలా నచ్చాయి. ఇదే విషయం భార్యతోటి కూతురు తోటి చర్చించి మాకు మీ సంబంధం నచ్చింది అమ్మాయిని కూడా అడిగి మీకు కూడా నచ్చితే ఏ విషయం తెలియజేయండి అంటూ బయలుదేరడానికి సిద్ధమయ్యారు. కృష్ణారావు గారి దంపతులు కారు వరకు వచ్చి మర్యాదగా సాగనంపారు మగ పెళ్లి వారిని. రఘురామయ్యగారు తాము సాయంకాలం బస్సు కి హైదరాబాద్ వెళ్ళిపోతున్నామని అంతవరకు రావులపాలెం లోని హొటల్లోనే ఉంటామని చెప్పారు.

కృష్ణారావు గారి దంపతులకు పెళ్ళికొడుకు ఉద్యోగం కుటుంబం బాగా నచ్చాయి గాని మనసులో ఇంకో దిగులు ఉంది. పెళ్లి విషయంలో కృష్ణారావు గారి భావాలకి మగ పెళ్లి వారు ఒప్పుకుంటారో లేదో. ఒప్పుకోకపోతే ఎలాగా మనసు చంపుకుని పెళ్లి చేయడం ఎలాగా. మంచి సంబంధం వదులుకోలేరు. అందరికీ ఆదర్శంగా ఉండేలా ఉండాలని చిన్నప్పటినుంచి కృష్ణారావు గారి ఆశ. అలాగే ఉద్యోగ విషయంలో కూడా చాలా కష్టపడి పిల్లలకి పాఠాలు నేర్పిస్తాడు. ఆ గ్రామ పాఠశాలలో సొంత ఖర్చులతోనే ఒక ప్రయోగశాల నిర్మించాడు. అక్కడ లేని పరికరం లేదు. ఆదర్శ ఉపాధ్యాయుడుగా ఇప్పటికి రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ చేత అవార్డులు అందుకున్నాడు.

సరే ఎప్పటికైనా చెప్పక తప్పదుగా అనుకుంటూ భార్య కూతురు అంగీకారం తీసుకుని భార్యాభర్తలిద్దరూ రావులపాలెం బయలుదేరి వెళ్ళేటప్పటికి మధ్యాహ్నం 3:00 అయింది.

కృష్ణారావు గారి దంపతులను సాదరంగాలోపలికి ఆహ్వానించి కూర్చోబెట్టి చేయగలిగిన మర్యాదలు అన్నీ చేశారు. చూడండి మీ సంబంధం బాగా నచ్చింది మాకు. మా అమ్మాయి కూడా అంగీకారం తెలిపింది. మీ పద్ధతి గౌరవం అన్ని బాగా మాకు నచ్చాయి. మాది ఏమీ లోటు లేని సంసారం. మేము అసలు సిటీలో ఉన్న పెళ్ళికొడుకుల సంబంధం చూడకూడదు అనుకున్నాము. కానీ మీ తండ్రి గారు మన కోనసీమ జిల్లా వాళ్లే కాబట్టి మన పద్ధతులు ఆచార వ్యవహారాలు ఒకే విధంగా ఉంటాయని ఉద్దేశంతో మిమ్మల్ని పెళ్లి చూపులకు ఆహ్వానించాం. అయితే పెళ్లి విషయంలో నాకు కొన్ని భావాలు ఉన్నాయి. అంటే నేను ఆధునిక భావాలతోటి పెళ్లి చేయలేను. పర్యావరణ పరిరక్షణ అంటే నాకు చాలా ఇష్టం. అంటే హంగులు ఆర్భాటాలు ఏవి ఉండవు. మన శాస్త్రం ఏ విధంగా చెప్పిందో పర్యావరణాన్ని పాడు చేయకుండా పూర్వీకుల పద్ధతిలో పెళ్లి చేసి పదిమందికి ఆదర్శంగా ఉండాలని నా ఆకాంక్ష. సాధారణంగా ఆడపిల్లల తల్లిదండ్రులు ఎవరు ధైర్యంగా ఈ మాట చెప్పరు. మగ పెళ్లి వారు ఏ విధంగా చేయమంటేనే ఆ విధంగా చేస్తారు పెళ్లి. అందుకనే ముందుగానే నా మనసులో ఉన్న విషయాలన్నీ చెప్పేస్తున్నాను. మీకు ఇష్టమైతే తాంబూలాలు పుచ్చుకుందాం అంటూ తన మనసులోని మాటని గబగబా చెప్పేశారు కృష్ణారావు గారు.

మాకు ఏమీ తొందర లేదు మీరు నిదానంగా ఆలోచించుకుని హైదరాబాద్ వెళ్ళిన తర్వాత కబురు చేయండి అంటూ అరటిపళ్లబట్ట వాళ్లకి ఇచ్చి మా దొడ్లో పండినవే. మేము మందులు మాకులు వాడము. మాది అంతా గో ఆధారిత వ్యవసాయం అంటూ నవ్వుతూ చెప్పి బయటకు వెళ్లిపోయారు కృష్ణారావు గారు.

మర్నాడు ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ సభ్యుల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు రఘు రామయ్య గారు. పెళ్ళికొడుకుని గుచ్చి గుచ్చి మరీ మరీ అడిగారు. అంటే కొంతమందికి పెళ్లి చాలా అర్భాటంగా జరగాలని పెద్దపెద్ద కళ్యాణ మండపాల్లో చేయాలని ప్రీ వెడ్డింగ్ షూటింగు పోస్ట్ వెడ్డింగ్ షూటింగు డాన్సులు బ్యాండ్ మేళాలు ఊరేగింపులు ఇవి ఈనాటి పిల్లల కోరికలు. అటువంటి ఉద్దేశం రఘుకు ఏమైనా ఉందేమో అని చాదస్తంగా ప్రశ్నించారు. రఘు చెప్పిన మాటలు విని రఘురామయ్యగారికి చాలా ఆశ్చర్యం కలిగింది. చూడు నాన్న ఈ హంగులు అర్భాటాలు ఊరేగింపులు డాన్సులు ఆ ఒక్క రోజుకు మాత్రమే ఉంటాయి. కానీ జీవితాంతం నాతో కలిసి ఉండేది ఆ పెళ్లికూతురు మాత్రమే. ఆమె నాకు మనస్ఫూర్తిగా నచ్చింది. పెళ్లి ఎలా చేసినా పర్వాలేదు ఆ అమ్మాయి తోటే నా పెళ్ళంటూ కచ్చితంగా చెప్పేసాడు రఘు.

తమకి కట్నకానుకలు ఏమీ వద్దని పెళ్లి ఆడపిల్ల వారి ఇష్టప్రకారమే చేయమని తాంబూలాలు పుచ్చుకునే అవసరం లేదని డైరెక్ట్ గా ముహూర్తాలు పెట్టించమని కబురు పంపారు రఘురామయ్య గారు.

మొత్తానికి అనుకున్న శుభ ముహూర్తం రానే వచ్చేసింది. మగ పెళ్లి వారి అయినవిల్లి లోని విడిది ఇంట్లోకి తరలి వచ్చారు. ఆడపిల్ల వారు డోలు సన్నాయి బాజా భజంత్రీలతో గౌరవ మర్యాదలతో లోపలకి ఆహ్వానించారు. లోపలికి రాగానే చూస్తే ఆ విడిదిల్లు పెద్ద పెంకుటిల్లు. ఇంటి ముందు తాటాకులతో వేసిన పందిరి దానికి మావిడాకులు తోరణాలు ఇంటి లోపల ప్రతి గుమ్మానికి మావిడాకులు తోరణాలు ఇల్లు కొత్తగా వెల్లవేసినట్టుంది గుమ్మాలకి పచ్చగా పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టి ఉన్నాయి. సుమారుగా 10 గదులున్నాయి. పెద్ద మండువా ఇల్లు. లోపల ఫ్యాన్లు ఉన్నప్పటికీ పెరటి వైపు నుంచి మంచి చల్ల గాలి. ప్రాణం చాలా హాయిగా ఉందనుకున్నారు మగ పెళ్లి వారు. బయట అరుగు మీద ఒక 20 వరకు మడత మంచాలు గోడకు చేర వేసి ఉన్నాయి. అచ్చు పల్లెటూరి పెళ్లి లాగే ఉంది అనుకున్నారు. కాఫీ టిఫిన్లు రెడీగా ఉన్నాయి రండి అంటూ ఆడపెళ్లి వారు బొట్టు పెట్టి పేరుపేరునా ఆహ్వానించారు కృష్ణగా రావు గారి ఇంటికి మగ పెళ్లి వారిని.

కృష్ణారావు గారి ఇంటికి వెళ్లేటప్పటికి ఇంటి వెనకాల ఉన్న పెరడులో పెద్ద తాటాకుల పందిరి వేసి పచ్చటి మావిడాకులు తోరణాలు కట్టి నేలంతా శుభ్రంగా అలికేసి అందంగా ముగ్గులు పెట్టి నేల బల్లలు వేసి అరిటాకులో ఇడ్లీ కారప్పొడి పెసరట్టు రెండు రకాల పచ్చళ్ళు వడ్డించి రెడీగా ఉన్నాయి. పంచలు కట్టుకున్న వంట బ్రాహ్మలు చేతిలో తాటాకు బట్టలతో అటు ఇటు తిరుగుతూ ఆప్యాయంగా వడ్డిస్తున్నారు. కృష్ణారావు గారు భార్య దగ్గరుండి కొసరి కొసరి వడ్డించారు. ఈ వంట బ్రాహ్మలు ఎక్కడి నుంచి తీసుకొచ్చారు అని అడిగారు రఘు రామయ్య గారు. అమలాపురం పక్కనున్న ఇందుపల్లి నుంచి తీసుకొచ్చామని చెప్పారు.టిఫిన్ చాలా రుచికరంగా ఉందని మెచ్చుకున్నారు రఘు రామయ్య. కాఫీలు గాని టీలు గాని ఎక్కడ లేవు. పాలు తప్పితే చెరుకు రసం ఈ రెండింటితోటే టిఫిన్ కార్యక్రమం ముగించారు. ఈ విందు చాలా వెరైటీగా ఉందని హైదరాబాద్ నుంచి వచ్చిన రఘురామయ్యగారి బంధువులు మెచ్చుకున్నారు. పెళ్లి వేదిక చూద్దురుగాని రండంటూ మగపెళ్లి వారిని కృష్ణారావు గారు ఆ పెద్ద పందిరిలోనే తూర్పుముఖంగా కట్టిన పెళ్లి వేదిక దగ్గరికి తీసుకువెళ్లారు.. చుట్టూ అరటిగె లతో ఉన్న అరటి మొక్కలు ఆ నాలుగు రాటలకి కొబ్బరి ఆకులు లోపల మామిడి తోరణాలు నాలుగు పక్కల మల్లెపూల దండలు అబ్బా ఎంత అందంగా ఉంది కళ్యాణ వేదిక.మధ్యలో ట్యూబ్ లైట్లుతో చాలా చూడముచ్చటగా ఉంది. ఎక్కడ అధునాతన అలంకరణలు లేవు. కంటికి ఆకర్షణీయమైన రంగులే గాని ప్రమాదకరమైన రంగులు లేవు.

సాయంకాలము ఈ మల్లెపూలు దండలు తీసేసి గులాబీ దండలు కడతామని చెప్పారు కృష్ణారావు గారు

పురోహితులనుకుంటాను ఒక వారగా కూర్చుని స్నాతకం ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణారావు గారిని చూడగానే అయ్యా మళ్లీ దుర్ముహూర్తాలు వచ్చేస్తాయి. స్నాతకం పీటల మీద కూర్చోవాలని మగ పెళ్ళి వారికి చెప్పండి అంటూ తొందర పెట్టాడు.నమస్కారం నా పేరు రఘురామయ్య నేను పెళ్ళికొడుకు తండ్రిని మీది ఏ ఊరు అంటూ ప్రశ్నించారు. అయ్యా మాది తణుకు పక్కన ఉన్న ఇరగవరం. మేము వేద పండితులం. మా గురువుగారు సాయంకాలం వస్తారు అంటూ చెప్పుకుంటూ వచ్చారు.

సరేనండి మేము తయారయ్యే వస్తా%శీ% అంటూ మగపెళ్లివారు వెళ్లిపోయారు .కాసేపటికి కృష్ణారావు గారు మేళతాళాల తోటి భజంత్రీలు తోటి పెళ్ళికొడుకుని పల్లకిలోను మగ పెళ్లి వారిని వేదిక దగ్గరికి సగౌరవంగా తీసుకుని వచ్చారు. ముందుగానే చెప్పిన విధంగానే ఫోటోగ్రాఫర్ వేదికను ఎక్కకుండా కింద పందిరి లోనే కెమెరా పెట్టుకుని ఫోటోలు వీడియోలు తీయడానికి ప్రయత్నం చేస్తున్నాడు. కాశీ ప్రయాణం సజావుగా జరగకుండా బావమరిది బతిమాలి అక్కను పెళ్లి చేస్తానని మాట ఇచ్చి నోరు తీపి చేసి పెళ్ళికొడుకును వెనకకు తీసుకొచ్చాడు. పురోహితులు గారు ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంత్రాలుదాటించకుండా శాస్త్ర ప్రకారం స్నాతకం పూర్తి చేసేటప్పటికి మధ్యాహ్నం ఒంటి గంట అయింది.

ఈ మధ్యకాలంలో ఇంత సేపు స్నాతకం చేయించిన వారిని ఎక్కడ చూడలేదు అనుకుని రఘురామయ్య గారు సంతృప్తి పడ్డారు. నిజమే మరి ఆ కాలం మనుషులకి ఆ కార్యక్రమ యొక్క విలువ ఏమిటో తెలుస్తుంది.

ఈలోగా కృష్ణారావు గారు భార్య మగ పెళ్లి వారిని వంటలు రెడీగా ఉన్నాయని భోజనాలు చేయడానికి రండి అని బొట్టు పెట్టి ఆహ్వానించారు ప్రతి ఒక్కరిని. ఉదయం లాగే నేల బల్లలు వేసి ఎదురుగుండా అరిటాకు లో పప్పు టమాట కొత్త అవకాయి గుత్తి వంకాయ కూర పనసపొట్టు కూర బూరె లు పులిహోర ముక్కల పులుసు అప్పడాలు వడియాలు తో ఆకు అంతా నిండుగా ఉంది. గాజు గ్లాసులతో మంచినీళ్లు చక్కగా పెట్టి ఉన్నాయి.కొమ్ము చెంబుతో నెయ్యి పట్టుకుని మడి కట్టుకున్న వంట బ్రాహ్మలు పెళ్లి వారికి వడ్డనలోమునిగిపోయారు. కృష్ణారావు గారు భార్య ప్రతి వారి దగ్గరికి వచ్చి ఏం కావాలో దగ్గరుండి చూసుకుంటున్నారు. అసలు ఈ కాలంలో క్యాటరింగ్ భోజనాలు తప్పితే ఇలా గౌరవంగా మర్యాదలతో ఆప్యాయంగా భోజనాలు వడ్డించేవారిని చూడలేదని ఊరి ప్రజలతో పాటు హైదరాబాదు పెళ్ళివారు కూడా ఆనందపడ్డారు. భోజనాల్లో ఎక్కడ అధునాతనమైన వంటలు గానీ మసాలా దినుసులు గాని కృష్ణారావు గారు వాడనివ్వలేదు. అంతా సాంప్రదాయ పద్ధతే తృప్తిగా భోజనం చేసి మగపెళ్లి వారు ఆనందంగా విడిదిలోకి వెళ్లిపోయారు. వెళ్లేటప్పుడు తమలపాకులు వక్కపొడి సున్నం రాసి చిలకల్లా చుట్టి పెళ్ళివారికి అందించారు ఇది చూడడానికి చాలా అందంగా ఉంది.

సాయంకాలం 6:00 కల్లా ఎదురు సన్నాహాలని మధ్యాహ్నం పూట ఫలహారాలు విడి దిలోకే తీసుకొస్తామని రాత్రి 7 గంటలకు అలా పెళ్లి పీటల మీద కూర్చోవాలని ఒకపక్క పెళ్లి అవుతుంటే మరొక పక్క భోజనాలు ఏర్పాట్లు చేసుకుంటామని రఘురామయ్యగారికి చెప్పాడు కృష్ణారావు గారు.

పెళ్లిలో ప్రతి కార్యక్రమం నిదానంగా ఆనందంగా నడిపిస్తేనే దాని అందం తెలుస్తుంది. మగ పెళ్లి వారిని బెల్లం పానకంతో నోరు తీపి చేసి ఆడపడుచులను ఇత్తడి బిందువులతో సత్కరించి శుభలేఖను తప్పులు లేకుండా చదివి ఇరు వర్గాల పెళ్లి వారిని ఒకరినొకరు సత్కరించుకుని అందంగా ఆనందంగా పరిచయాలు పూర్తి చేసుకుని ఎదురు సన్నాహం కార్యక్రమం ముగించి భోజనాలు రెడీ అంటూ ఆహ్వానించారు.

శనివారం నియమం ఉన్నవాళ్లు టిఫిన్లు కాని వాళ్ళు భోజనాలు ఉదయం లాగే అరిటాకులలో నేల బల్లల మీద కూర్చుని సంతృప్తిగా భోజనాలు కాని చ్చారు. రాత్రి భోజనానికి బంగాళదుంప ఉప్మా కూర అరటికాయ వేపుడు కొబ్బరికాయ పచ్చడి సాంబారు అప్పడాలు వడియాలు బొబ్బట్లు పొట్టి కాజా అరటికాయ బజ్జి గడ్డ పెరుగు లు తయారు చేయడంలో ఇందుపల్లి వంట వాళ్ళు తమ ప్రతాపం చూపించారు. మజ్జిగ లోకి మామిడిపండు అంటూ కొసరి కొసరి వడ్డించారు. కోనసీమ భోజనమా మజాకా. వంట వాళ్ళు అటు ఇటు వడ్డన చేస్తూ నాలుగైదు గాజు గ్లాసులు పగలగొట్టేశారు.

ఈ కృష్ణారావు గారి శ్రద్ధ చూడండి ఫలహారాలు భోజనాలకి అరటి ఆకులు మంచినీళ్లకి గాజు గ్లాసులు వాడి పర్యావరణానికి పెద్ద పీట వేశారు. ఎక్కడా ప్లాస్టిక్ అనే మాట లేదు. డైనింగ్ టేబుళ్లు షామియానాలు కుర్చీలు అసలు లేవు.

ఎందుకంటే షా మియనాలు ఈ మధ్యన చావుకి పెళ్లికి కూడా అవే వాడేస్తున్నారు. అదీ కృష్ణారావు గారు భయం. ఎన్నాళ్ళయిందో ఇలాంటి పెళ్లి చూసి అని మగపెళ్లి వారు అనుకున్నారు. ఇక పెళ్లి సందడి మొదలైంది. పెళ్లి తంతులన్నీ శాస్త్రం చెప్పిన ప్రకారం యధావిధిగా పురోహితులు వారు చేయించుకుంటూ వెళ్ళిపోతున్నారు. తలంబ్రాలు స్వచ్ఛమైన బియ్యంతో ఆనందంగా సంతోషంగా పెళ్లికూతురు పెళ్ళికొడుకు నిదానంగా ఒకరి తల మీద ఒకరు పోసుకున్నారు. పెళ్లి మండపం మీద పురోహితులు కన్యాదానం చేసే వాళ్ళు మగ పెళ్లి వారిలో ముఖ్యులు పెళ్ళికొడుకు పెళ్ళికూతురు తప్ప ఇంకెవరికి అస్కారం ఇవ్వలేదు కృష్ణారావు గారు. దాని మూలంగా ఆహుతులు అందరికీ కూడా పెళ్లి శుభ్రంగా కనబడింది. యధావిధిగా కార్యక్రమాలన్నీ తూచా తప్పకుండా చేయించి మర్నాడు ఉదయమే అయినవిల్లి వినాయకుడి దర్శనం చేయించి నూతన దంపతులను పెళ్లి వారిని సాగనంపారు.

రఘురామయ్య గారు బస్సు ఎక్కబోతు ఈ పెళ్లి ఆరోగ్యకరమైన పెళ్లి అని చాలా సంతోషంగా ఉందని ఇది చాలా కాలం పాటు ప్రజలందరూ చెప్పుకుంటారని ఆదర్శవంతమైన వివాహం అని పదేపదే కృష్ణారావు గారిని ప్రశంసించి హైదరాబాద్ వెళ్లిపోయారు.

ఈ పెళ్లి గురించి పేపర్ వాళ్ళు టీవీలు వారు పెద్ద ఎత్తున ప్రచారం చేసాయి. పర్యావరణానికి పెద్ద ఎత్తున పీఠ%శీ% వేసే ఆ జిల్లా కలెక్టర్ గారు కృష్ణారావు గారిని రఘురామయ్య గారిని ఇద్దరిని సన్మానించి గౌరవించారు.

**రచన మధునాపంతుల చిట్టి వెంకట సుబ్బారావు**
**కాకినాడ 9491792279**

విశాఖ సమాచారమ్

శనివారం 13-04-2024

# దాంపత్యం గొప్పతనం

దాంపత్యం ఒక శాశ్వతబంధం. కానీ ఆ బంధంలో చాలాచోట్ల పగుళ్ళు కనిపిస్తున్నాయి. భార్యతో భర్త, భర్తతో భార్య సర్దుకుపోలేని పరిస్థితులు ఎక్కువౌతున్నాయి. ఇటీవల కోర్టుల్లో అత్యధికంగా వస్తున్నవి విడాకుల కేసులే. ప్రేమించి పెళ్ళాడిన వారు కూడా అనతికాలంలోనే విడాకులకోసం ముందుకు వస్తున్నారు. పటిష్టంగా ఉండవలసిన భార్యాభర్తల బంధంలో ఈ చీలిక ఏమిటి? ప్రధానంగా ఈ బంధం గొప్పతనం తెలియకపోవడమే దీనికి కారణం. ఒకరిలో ఒకరికి నచ్చనివి తారసపడడం సహజమే. అన్నివిధాలా ఏ వ్యక్తీ మరొక వ్యక్తిని తృప్తిపరచలేడు. కానీ 'ప్రేమ' అనే మౌలికాంశం ఉన్నప్పుడు క్షమ, సర్దుబాటు ఉంటాయి. ఒకరు కొన్నింటిలో రాజీపడితే, ఇంకొకరు మరికొన్నిటిలో రాజీ పడతారు. జీవితమే ఒక రాజీ. మనకున్న శరీరంతో దానికి వచ్చే రుగ్మతలతో మనం రాజీ పడుతున్నట్లే - ముఖ్యమైన మానవ సంబంధాలతోనూ రాజీ పడాలి. ఒక అవేశం, ఒక అసహనం బలమైన అనుబంధాల్ని తెంచకూడదు. కలిసిరాని కాలం, పరిస్థితులు ఎలా ఉన్నా 'ప్రేమ'తో ఒకరినొకరు అర్థం చేసుకుని, ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విధంగా చెరి ఒకరు క్షమను పాటించినప్పుడు అనుబంధం నిలుస్తుంది. కుటుంబవ్యవస్థ - ఈ దేశం సాధించుకున్న గొప్ప అంశం. దానికి మూలం దాంపత్య ధర్మమే. పార్వతీ పరమేశ్వరులు, లక్ష్మీనారాయణులు, సీతారాములు అంటూ దాంపత్య ధర్మాన్ని దేవతా స్థానంలో ఉంచి ఆరాధించే సంప్రదాయం మనది. ఆ దేవదంపతులకు అనేకమార్లు కళ్యాణాలు చేస్తూ - ఆ ఉత్సవాల ద్వారా వివాహవ్యవస్థలోని పవిత్రతనీ, దాంపత్యంలోని శాశ్వతత్వాన్నీ గుర్తు చేసుకుంటాం. ముఖ్యంగా ఇరువురికీ లభిస్తున్న ఆర్థికస్వేచ్ఛ కూడా విడిపోవడానికి తెగించడంలో ముఖ్యకారణమవుతోంది. రెండవది తీవ్రమైన అసహనం. మూడవది తమ కుటుంబం, పిల్లల భవితవ్యం గురించి ఆలోచించలేకపోవడం.

**ముఖ్యవిషయం:** మన కాస్త సహనం - శాశ్వతమైన ఒక ధర్మాన్ని నిలబెడుతుంది. పతి ఎలా ఉన్నా సహించే పతివ్రతల కథలు మనకి కొన్ని పురాణాల్లో కనిపిస్తాయి. అవి అతికొద్ది, కానీ ఆ కథల అసలు సందేశం పతులు దుర్మార్గంగా ఉండాలని చాటడం కాదు. సహనంతో తమ బంధాన్ని నిలిపి, ఒక ధర్మాన్ని గౌరవించిన త్యాగంలోని దివ్యత్వాన్ని కీర్తించడమే వాటి పరమార్థం. 'స్త్రీని నోటితో గానీ, చేతితో గానీ హింసించరాదు' - అని వైదిక సంస్కృతి చాటుతోంది. విజ్ఞానంలో, గృహనిర్వహణలో స్త్రీ మహారాణి. ఇంటి సంపద ఆమె చేతులపైననే వినియోగింపబడాలని శాస్త్రం చెబుతోంది. 'సామ్రాజ్ఞీభవ' అంటూ వివాహక్రియలో వరుడు, వధువును మంత్రపూర్వకంగా జీవితంలోకి ఆహ్వానిస్తాడు. ఇరువురూ కలిసి మంచి స్నేహితులుగా మసలాలి - అని వేదం బోధిస్తోంది. సప్తపది - సఖ్యానికి సంకేతం.

**'సఖా సప్తపదా భవ'**

ఏడడుగులతో స్నేహాన్ని సాధించి, దేవతల సాక్షిగా చివరివరకు -'ప్రాణం, శరీరం' లా కలిసి ఉండాలి అనే ఆకాంక్ష ఆ పెళ్ళి మంత్రాలలో కనిపిస్తుంది.

స్నేహంలో క్షమించడం, రక్షించడం, ప్రేమించడం, పాలుపంచుకొనడంలో ప్రధానాంశాలు. అవన్నీ భార్యాభర్తల బంధంలో ఉంటాయి - ఉండాలి.

భర్త అల్పాయుష్కుడని తెలిసినా అతడిని అంటిపెట్టుకొని, తన తపశ్శక్తితో కాలాన్నే శాసించి, తన పతిని బ్రతికించుకున్న సతీ సావిత్రిలోని ధైర్యం స్త్రీ ఔన్నత్యానికి ప్రతీక. ప్రతికూల పరిస్థితుల్ని చాకచక్యంగా సానుకూల పరచుకోవడమే ఘనత కానీ, పరిత్యజించడం శ్రేయస్సు కాదు.

నల దమయంతుల చరిత్ర, ఇతిహాసంలో ఒక మణిపూస, దాంపత్యంలోని విలువని చాటే అద్భుత వృత్తం. కాలం కలిసిరాని పరిస్థితి జీవితంలో ఒక్కొక్క దశలో ఎవరికైనా తప్పనిసరి. ఆ సమయంలోనే ఉద్రేకాలకు లోనుకాకుండా, ప్రశాంత చిత్తంతో, చాతుర్యంతో, సమయస్ఫూర్తితో వ్యవహరించే సంయమనం ప్రదర్శించాలి.

ద్యూతంలో తన భర్త ఓడిపోయాక, పిల్లల్ని తన పుట్టింటి రక్షణలో ఉంచినప్పటికీ, తాను మాత్రం పతికి తోడుగా అడవులకు వెళ్ళింది. దమయంతి. కానీ తనతో పాటు ఆట అగచాట్లు పడడం ఇష్టం లేని నలుడు, అడవిలో ఆమెను విడిచి వెళ్ళాడు. తాను కనపడకపోయేసరికి - ఆమె విధిలేక పుట్టింటికి వెళ్ళి రక్షణ పొందుతుందని అతడి ఊహ.

తన భర్త బుద్ధిని ఏదో అదృశ్య శక్తి (కలిపురుషుడు) శాసిస్తోందని గ్రహించిన దమయంతి, అనేక అవరోధాల నెదుర్కొని తన పుట్టినింటికి చేరుకుంది. కానీ అక్కడ ఉంటూనే తెలివిగా ఆమె నలుని జాడను తెలుసుకొని అతడిని తిరిగి చేపట్టింది. ఇక్కడ దమయంతి ఘనతనే పురాణకర్త శ్లాఘించారు. ఓర్పు, సర్దుబాడు - ఎప్పటికైనా గెలుస్తాయి.

సృష్టిలో 'అవసరం' అనిపించిన వాటికోసం ఎన్నో సర్దుబాట్లు, సహనాలు, రాజీపడడాలు ప్రతివ్యక్తి జీవితంలోనూ మామూలే. ఆ అంశాలే వివాహ బంధంలో కూడా అమలుపరిస్తే సుఖసంతోషాలు సహజంగా లభిస్తాయి. భార్యాభర్తల బంధం ధనంకంటే గొప్పది. కేవలం ఆర్థికవసరాల వల్లనే కలిసి ఉండడం, ఆర్థిక స్వాతంత్ర్యం వలన విడిపోవడమ్ అనే తేలికపాటితనం దాంపత్య బాంధవ్యంలో తగదు. కడదాకా మిగిలే కమ్మని బంధం ఇది ఒక్కటే. రెక్కలు వచ్చి పిల్లలు ఎగిరివెళ్ళిపోయినా, పండుటాకులై ఒకరికొకరు మిగిలేది దంపతులే. ఒడుదుడుకుల్లో తోడై, బ్రతుకు పయనంలో ప్రయాణించి అలసి, పడమటి సంధ్యారాగంలో జంట స్వరాలుగా మిగిలే శాశ్వతమైన సాహచర్యం ఇది. నిగ్రహం, నిబద్ధత - దాంపత్యంలో ప్రధాన సూత్రాలు. ఆరోగ్యవంతమైన ఒక వ్యవస్థను సంయమనంతో కాపాడుకోవలసిందే.

'అనన్యా హి మయా సీతా భాస్కరస్య ప్రభాయథా'

- అని శ్రీరాముడు సీత గురించి చెప్పినమాట 'సూర్యునికి వెలుగువలె సీత అనన్య (వేరుకాదు)'. ఇంతకంటే దంపతుల ప్రేమకు గొప్ప నిర్వచనం మరొకచోట కానరాదు.

సూర్యునీ అతని కాంతినీ ఎలా విడదీయలేమో అలాగే సీతారాముల్ని (భార్యాభర్తల్ని) వేరుచేయలేం. పురాణేతిహాసాలలో అత్రిమహర్షి అనసూయలు, అరుంధతీ వసిష్ఠ మహర్షులు, లోపాముద్ర అగస్త్యులు వంటి ఆదర్శ ఋషి దంపతులు గోచరిస్తారు. అనసూయ ఘనతను అత్రి మహర్షి స్వయమ్గా ప్రశంసించాడు. అవసరం కూడా. అన్యోన్యత కలిగిన దంపతుల పెంపకంలో ఎదిగే బిడ్డలు కూడా ఆరోగ్యవంతమైన మనశ్శరీరాలతో ప్రయోజకులుగా ప్రగతిని సాధించగలుగుతారు. విశ్వనాథ వారి 'వేయిపడగలు' లో భర్త భార్యతో అన్నమాట - చివరకు 'నేను మిగిలితిని - నీవు మిగిలితివి'. ఇది ఆ నవలకే చివరిమాట. వేయిపడగల అనంతునిలా విస్తరించిన ధర్మంలో 998 పడగలు (అసంఖ్యాకధర్మాలు నశించినా - ఇంకా 'భార్యాభర్తలు' అనే రెండు పడగలు మిగిలాయి. చాలు - ఆ రెండు పడగలు మిగిలినా -వాటి పైననే తక్కిన సనాతన ధర్మమంతా నిలబడగలదు.

# రాష్ట్రంలో రెండవ గ్రోసరీ ఫుల్‌ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలోని స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ విశాఖపట్నంలో తన కిరాణా ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తరించిందని హెరిటేజ్ ఫుడ్స్ సీఈఓ శ్రీదీప్ కేశవన్,

ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ హెడ్, వైస్ ప్రెసిడెంట్ హరి కుమార్ తెలిపారు. స్థానిక వినియోగదారులకు మరుసటి రోజు కిరాణా డెలివరీలను అందిస్తోందన్నారు. ఫ్లిప్‌కార్ట్ తమ స్థానిక వినియోగదారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ఫ్రీడమ్ హెరిటేజ్ వంటి ప్రముఖ ప్రాంతీయ బ్రాండ్ల క్యూరేటెడ్ శ్రేణిని అందిస్తుందని, అలాగే డైరీ, గుడ్లు, చాక్లెట్లు, స్టేపుల్స్, క్లీనింగ్ ఎయిడ్స్ మరిన్ని వంటి వర్గాల నుండి 6,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను అందిస్తుందన్నారు.

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ గమ్యస్థానాలలో విశాఖపట్నం ఒకటనీ ఆన్లైన్ కిరాణా సామాగ్రి కోసం ప్రధాన మార్కెట్‌గా వెలుగొందుతుందన్నారు. ఇది విజయవాడ తర్వాత రాష్ట్రంలో రెండవ గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రం అని చెప్పారు.

ఈ కొత్త ఫుల్ ఫిల్మెంట్మె సెంటర్ దాదాపు 77,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, శ్రీకాకుళం విజయనగరంతో పాటు విశాఖపట్నంలో రోజుకు 8,000 ఆర్డర్లను ఇది ప్రాసెస్ చేయగలదని చెప్పారు. ఈ ప్రాంతంలోని అనేక చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ, స్థానిక రైతుల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఇది దాదాపు 1,000 ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించనుందనీ తెలిపారు.

# మహిళలను మోసం చేసి యుద్ధానికి సిద్ధం అంటున్న జగన్ - కొణతాలవెంకటరావు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహిళలను జగన్ మోహన్ రెడ్డి ద్రోహం, మోసం చేస్తున్నారని, ఇన్నాళ్ళ అక్కచెల్లెమ్మలంటూ ఊరీదర గొట్టిన జగన్ వారికి చేయూత పథకం కింద ఇచ్చే ఆర్థికసాయాన్ని ఎగ్గొట్టి ఎత్తుగడ వేసి ఈ ఏడాది మార్చి 7వ తేదీన బటన్ నొక్కి కార్యక్రమం చేసినప్పటికీ నిధులు మహిళలు ఖాతాల్లో పడలేదని మోసపూరిత మాటలతో నమ్మించి మోసం చెయ్యడం జగన్ రెడ్డికి అలవాటేనని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై ఘాటుగా విమర్శలు చేశారు. చేయూత పథకం కింద ఒక్కొక్క మహిళకు 18,500 చొప్పున 26.98 లక్షల మందికి 5060 కోట్లు చెల్లించవలసి ఉండగా మార్చి 7వ తేదీన చేయూత పథకానికి బట్టన్ నొక్కిన మహిళా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు పడలేదని వెంకటరావు ఏద్దేవా చేశారు. తెలుగు మహిళా మాజీ పట్టణ శాఖ అధ్యక్షురాలు మాజీ చైర్మన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ కోట్ని ఉమా మహేశ్వరి మాట్లాడుతూ చేయూత పథకం లబ్ధిదారులకు నగదును గత సంవత్సరం సెప్టెంబర్ లోనే విడుదల చేయనున్నట్లు 2023-24 సంక్షేమ క్యాలెండర్ లో ప్రకటించారని తరువాత ఎన్నికల ప్రచారానికి పనికొస్తుందని 2024 ఫిబ్రవరిలో ఇస్తామని క్షేత్రస్థాయిలో వాలంటీర్ల ద్వారా ప్రచారం చేశారని ఫిబ్రవరి 5వ తేదీన విడుదల చేస్తామని, ఆ తరువాత 16వ తేదీకి, మరల 21వ తేదీకి తరువాత 26కి ఇలా వాయిదాల మీద వాయిదాలు వేశారని, చివరికి మార్చి 7 తేదీన అనంతపురం సభలో జగన్ రెడ్డి బట్టన్ నొక్కిన మహిళల ఖాతాల్లో ఒక రూపాయి పడలేదని ఓట్లు కోసం నమ్మించి మోసం చేయడం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని మద్య నిషేధం దశలు వారీగా చేస్తామని 2019 ఎన్నికలకు ముందు ప్రచారం చేసి మాట తప్పి మడం తిప్పి 35 మంది చావుకి కారణమై మహిళలు మాంగల్యాలతో చెలగాటమాడారని జగన్ రెడ్డి పై ఉమా విరుచుకుపడ్డారు. పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు ఆసరా పథకంలో కూడా చివర విడత చెల్లించవలసిన వాయిదాలు అనకాపల్లి పట్నంలో 1440 గ్రూపులు ఉన్నప్పటికీ స్వల్ప సంఖ్యలో కొన్ని గ్రూపులకి మాత్రమే ఆసరా చివర విడత సొమ్ములను వేసి తక్కిన గ్రూపులకు అన్యాయం చేశారని ఇది మహిళలను మోసం చేయడం కాదా అనే జగన్ ని ప్రశ్నించారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి మహిళ ఓటర్లు చుక్కలు చూపించడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు ఉమా జగన్ వ్యాఖ్యానించారు.

# సేవల్లో మేటి - అవేంజర్స్ & ఆసరా ఛారిటీ





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అవెంజర్ స్టార్స్ క్రికెట్ టీం మరియు ఆసరా చారిటీ సంయుక్తంగా నిర్వహించిన 15 వ వార్షిక ఉగాది సంబరాలు కార్యక్రమమును లెబెన్షీల్ఫీ (మానసిక వికలాంగుల హాస్టల్) నందు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గీతం కాలేజ్ అధ్యక్షులు, విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్. శ్రీ భరత్ విచ్చేసి ఈ కార్యక్రమము ఇంత ఘనంగా నిర్వహించిన ఆర్గనైజేషన్ వారిని, వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. నాకు కూడా సేవా కార్యక్రమాలు అంటే చాలా ఇష్టమని మీరు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా చెయ్యాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. దీనిలో భాగంగా హాస్టల్ వారికి కావలసిన నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు హాస్టల్ నిర్వాహకులు లక్ష్మి సూర్యశ్రీకి అందజేశారు.

ఉగాది సంబరాల్లో పాడుతా తీయగా 2022 విన్నర్ సార్థక్ రాథో మరియు కొందరి చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహంచారు వాటితో పాటు విశాఖపట్నంలో ఉంటూ గురువులకు, సామాజిక సేవకులకు, హాస్టల్ సిబ్బంది కొంతమందికి సన్మానాలు భరత్ చేతుల మీదుగా జరిగాయి, అదే విధంగా అమేజింగ్ స్టార్స్, ఆసరా ఛారిటీ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అన్నీ కలిపి వున్న ఫోటోలను బ్రోచర్ రూపంలో తయారు చేసి జి. మంగవేణి ఆవిష్కరించారు.

ఈకార్యక్రమంలో 18వ వార్డు కార్పొరేటర్ జి. మంగవేణి, అవెంజర్ స్టార్స్ క్రికెట్ టీం అధ్యక్షులు బండారు సాగర్, ఆసరా ఛారిటీ వ్యవస్థాపకులు రమణ వల్లి, కొన గోవింద్, బిశ్వజిత్రాయ్, శ్రీరామ్, దల్లి శివశంకర్ రెడ్డి, జి.వి.గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న నామినేషన్ దాఖలు- కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజక వర్గ కూటమి అభ్యర్థిగా ఈ నెల 18న నామినేషన్ దాఖలు చేయనున్నానని కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు స్పష్టం చేసారు.

స్థానికంగా గల గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ స్థాయి తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఆయన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెట్ ప్రకటించడంతోనే తన విజయం ఖరారు అయ్యిందని అన్నారు. ఎన్నికలలో నామినేషన్ వేయడం కీలక ఘట్టం అని అన్నారు. ఈ దిశలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. మీరే అభ్యర్థులుగా భావించి నామినేషన్ ఘట్టాన్ని ఓ పండుగ జరిగేటట్లుగా కృషి చేయాలని కోరారు.మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో నామినేషన్‌కు వెళ్తున్నప్పుడు ఎన్నికల బరిలో ఉన్న ప్రత్యర్థులు భయపడి తప్పుకొనేలా నామినేషన్ కార్యక్రమం ఉండాలని ఆయన సూచించారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు, పార్టీ భీమిలి మండల శాఖ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు, వై అనిల్ ప్రసాద్, గాడు వెంకట నారాయణ, కసిరెడ్డి దామోదర రావు, బమ్మిడి ఉమా సూర్యనారాయణ, జనసేన నుండి ఈఎన్ఎస్ చంద్రరావు, ఎస్ శ్రీనివాసరావు, పరిమి భువనేశ్వరి, బిజెపి నుండి కె రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుడికి ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానికంగా భీమిలి నివాసి అయిన తనకు ఒకసారి అవకాశం ఇచ్చి ఎంఎల్ఏగా గెలిపిస్తే భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని భీమిలి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్డాల వెంకట వర్మరాజు (హాసిని వర్మ) అన్నారు. భీమిలి మండలం తాళ్ళవలస లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ముందుగా తనకు భీమిలి టికెట్ వచ్చినందుకు పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలకు, ఇతర కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలను తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా భీమిలి లో స్థానికేతరులు ఎంఎల్ఏలు, మంత్రులయినా కూడా నేటికీ భీమిలి నియోజకవర్గంలో సరి అయిన అభివృద్ధి లేకపోవడం దురదృష్టకరమన్నారు. అవంతి శ్రీనివాసరావు 10సంవత్సరాలు(2 సార్లు), గంటా శ్రీనివాసరావు 5 సంవత్సరాలు (ఒకసారి) ఎంఎల్ఏ లుగా ఉండి ప్రజలకు ఏమి అభివృద్ధి చేసారని ఆయన ప్రశ్నించారు.మూతపడిన చిట్టివలస జ్యూట్ మిల్ ను తెరిపించలేక పోవడం, వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం, యువతకు ఉపాధి కల్పన చేయలేక పోవడం, పరిశ్రమలు స్థాపించలేక పోవడం, దివిస్ లో స్థానికులకు ఉద్యోగం అవకాశాలు కల్పించలేకపోవడం, ఐటీ హబ్ ను తీసుకురాలేకపోవడం వంటివి వారి తప్పిద్దాలే అన్నారు. అయితే స్థానికుడిగా తనను గెలిపిస్తే అవన్నీ చేసి చూపించడమే గాకుండా భీమిలి ని పర్యాటకరంగం అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేసారు. బీజేపీ అంటే బాబు , జగన్, పవన్ అని వారికి ఓటేస్తే కేంద్రం లో బీజేపీ కి ఓటేసినట్లే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కాలంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం లో సంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కాంగ్రెస్ ప్రకటించిన 9 మేనిఫెస్టోలతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదాకూడా వస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ తోనే ఆయన అన్నారు. ఈ సందర్భం గా భీమిలికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారికికాంగ్రెస్ అభ్యర్థి హాసిని వర్మ పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. సమావేశం లో పీసీసీ ప్రధాన కార్యదర్శి గాదం మహేష్, జీవీఎంసీ 4,6,8,3 డివిజన్ల అధ్యక్షులు పుక్కళ్ల రాజు, ఎం గౌతమ్, మధుసూదన రావు, రజనీ కాంత్ , బి కేశవ మూర్తి, గంధవరపు రమణ, తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి ఎంపీపీ వాసురాజు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండల పరిషత్ అధ్యక్షులు దంతులూరి వాసురాజు తిరిగి తన సొంతగూడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గత మూడు రోజుల క్రితం ఎంఎల్ఏ అవంతి శ్రీనివాసరావు విధానాలు నచ్చలేదని అందుకే రాజీనామా చేస్తున్నాని ప్రకటించిన అయన మరలా సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా స్థానికంగా విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ తాను ఒత్తిడి కారణంగా వైసీపీకి రాజీనామా చేసిన మాట వాస్తవమే అని, రాజకీయాలను వదిలివేద్దామని నిర్ణయించుకొన్నానని అన్నారు. అయితే వైసిపి పెద్దలు వై వి సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ తనను పిలిపించి మాట్లాడారని, ఇన్నాళ్లు పార్టీ కి సేవ చేసి ఇప్పుడు తప్పుకొంటావా అని అన్నారన్నారు. మనమందరం మరలా జగన్ ను ముఖ్యమంత్రి ని చేయాలని, ఇలాంటి సమయం లో పార్టీ కి తోడుగా ఉండాలని కోరడం తో తన రాజీనామాను ఉపసంహరించి తిరిగి వైసీపీలో కొనసాగుతానని ఎంపీపీ వాసురాజు స్పష్టం చేసారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన సిఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బయ్యవరం హెరిటేజ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనకాపల్లి ఉషా ప్రైమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అనకాపల్లి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ పరామర్శించారు. ఇటువంటి ప్రమాదం జరగడం పట్ల విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ఎటువంటి సహాయం కావాలన్నా ముందుంటానని క్షతగాత్రులకు హామీ ఇచ్చారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి శుక్రవారంనాడు ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మండలంలో లాలంకోడూరు గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 50% ఉత్తీర్ణత సాధించిందని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులలో ఎంపీసీ గ్రూపుకు చెందిన లెక్కల స్వాతి 702/1000 మార్కులతో ప్రథమ స్థానంలో, కె.కీర్తి (699/1000) కె.దీపికలు (698/1000) ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వి. యస్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# మీరు కాఫీ / టీ ప్రియులా?



మన శరీరంలో కెఫిన్ ఎంత ఎక్కువగా ఉంటే, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం అంత తక్కువగా ఉంటుందని తాజా అధ్యయనం సూచిస్తుంది.

సుమారు 9878 మంది జన్యు డేటాను విశ్లేషించిన పరిశోధకులు పై అధ్యయన ఫలితాలను ప్రచురించారు. ఈ అధ్యయనం భవిష్యత్తులో ఊబకాయం మరియు టైప్ 2 మధుమేహాన్ని తగ్గించే నాన్-కేలోరిక్ కెఫిన్ కలిగిన పానీయాల ఆవిష్కరణకు దారి తీస్తుందని కూడా భావిస్తున్నారు. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరమని కూడా వారు నొక్కి చెప్పారు.

ఈ సందర్భంలో, ఈ అధ్యయనం యొక్క ఉద్దేశ్యం ఎక్కువ కాఫీ తాగమని సిఫార్సు చేయడం కాదు అని ఎక్సెటర్ విశ్వవిద్యా లయంలో మధుమేహం మరియు స్థూల కాయంపై సీనియర్ లెక్చరర్ కటైనా ఘోస్ చెప్పారు.

**జన్యు వైవిధ్యాలు :** జన్యువుల యొక్క రెండు వైవిధ్యాల డేటా విశ్లేషణ కోసం తీసుకోబడింది. ఈ జన్యువులు కెఫిన్ జీవక్రియను నెమ్మదిస్తాయి. అందువల్ల, పైన పేర్కొన్న జన్యుపరమైన తేడాలు ఉన్నవారి రక్తంలో కెఫిన్ ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు వాదిస్తు న్నారు, కాబట్టి వారికి తక్కువ కాఫీ అవసరం. వారు పాల్గొనేవారి శరీర కొవ్వు, టైప్ 2 డయాబెటిస్ మరియు గుండె జబ్బుల ప్రమాదంపై డేటా ను కూడా సేకరించారు.

జన్యుపరంగా అంచనా వేయబడిన కెఫిన్ అధిక రక్త స్థాయిలు తక్కువ శరీర ద్రవ్యరాశి సూచికతో సంబంధం కలిగి ఉన్నట్లు కనుగొనబడింది. మరియు టైప్ 2 డయాబెటిస్‌లో 43 శాతం పాజిటివ్ బ్లడ్ కెఫిన్ స్థాయిలు బరువు తగ్గడం వల్ల వచ్చినట్లు కూడా అధ్యయనం చూపించింది. అయినప్పటికీ, కెఫిన్ తీసుకోవడం మరియు గుండె ఆరోగ్యానికి మధ్య ఎటువంటి సంబంధం లేదని అధ్యయనం కనుగొంది.

**బరువు తగ్గించే కాఫీ:** ఈ అధ్యయనానికి సంబంధించి బెంగుళూరులోని ఫోర్టిస్ హాస్పిటల్ సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ ఆదిత్య ఎస్ సౌతీ మాట్లాడుతూ కాఫీని మానసిక ఆరోగ్య ఉత్పత్తిగా విరివిగా వినియోగిస్తున్నారని చెప్పారు. కెఫిన్ బరువు తగ్గడానికి మరియు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడానికి ముడిపడి ఉందని ఆయన చెప్పారు. అయినప్పటికీ, కెఫిన్ తీసుకోవడం మరియు దాని ఆరోగ్య ప్రయోజనాల మధ్య సంబంధాన్ని నిర్ధారించ డానికి మరింత పరిశోధన అవసరమని ఆయన చెప్పారు.

**శరీరానికి ఆరోగ్యాన్ని ఇచ్చే కాఫీ:** కాఫీ యొక్క ప్రయోజనకరమైన ప్రభావాల గురించి మాట్లాడుతూ, డాక్టర్ సౌతి మాట్లాడుతూ, ప్రజలు వినియోగించే కాఫీ మొత్తాన్ని బట్టి ప్రయోజనాలు మారుతూ ఉంటాయి. అందువల్ల, వినియోగించే కాఫీ మొత్తాన్ని పర్యవేక్షించాలి. కాఫీ ఆరోగ్యానికి హానికరమైతే వెంటనే వైద్యులను సంప్రదిం చాలని అంటున్నారు.

అధిక రక్తపోటు లేదా గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా కాఫీ తాగాలి. ఎందుకంటే కాఫీ కొందరిలో రక్తపోటును పెంచుతుంది లేదా హృదయ స్పందన రేటును పెంచుతుంది. నిద్రపోయే ముందు కాఫీ తాగకపోవడమే మంచిదని, అది నిద్రకు భంగం కలిగిస్తుందని సౌతీ చెప్పారు.

**రోజూ కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:** రోజూ కాఫీ తాగితే టైప్ 2 మధుమేహం తగ్గుముఖం పడుతుందని హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్లో జనరల్ మెడిసిన్ అండ్ డయాబెటిస్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న వైద్యుడు రంగ సంతోష్ చెబుతున్నారు. కానీ అదే సమయంలో, ఆయన కెఫిన్ మొత్తం రోజుకు 400mg కంటే ఎక్కువ ఉండ కూడదని కూడా హెచ్చరించారు.

మనం రోజూ ఎంత కాఫీ తాగుతున్నామో పరిశీలించాలి. అదనంగా, కొంబుచా, ఎక్సెడ్రిన్, మిడోల్, చాక్లెట్, కాఫీ కలిపిన తృణధాన్యాలు, గ్రానోలా బార్లు, పెరుగు, ఐస్‌క్రీం మొదలైన కెఫీన్ ఉన్న ఇతర ఆహారాలు మరియు పానీయాల మొత్తాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి.

# ఉల్లిపాయ - వెల్లుల్లిల్లో మన ఆరోగ్యానికి ఏది బెటర్



'ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదంటారు' ఊరికే రాలేదు ఆ సామెత. ఉల్లిపాయకు ఉండే చరిత్ర అలాంటిది మరి. ఇక వెల్లుల్లితో అనేక దీర్ఘకాలిక సమస్యలు సమసిపోతాయి. మన శరీరానికి ఏవి మంచివి? ఏవి తింటే ఆరోగ్యంగా ఉంటామో పురాతన కాలంలోనే పెద్దలు చెప్పేశారు. కానీ మనం వాటిని పట్టించుకోకుండా ప్రాసెస్డ్ ఫుడ్, జంక్‌ఫుడ్‌లు తింటూ అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నాం. ఏదో అప్పడప్పుడు అయితే ఓకే కానీ నిత్యం వీటిపైనే ఆధార పడి ఉంటే మాత్రం చాలా డేంజర్. ఈ విషయం పక్కన పెడితే ఉల్లిపాయ-వెల్లుల్లిలో ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఎక్కువగా తీసుకుంటే మన ఆరోగ్యం మెరుగు పడుతుంది?

**ఉల్లితో ఎన్నో బెనిఫిట్స్:** ఉల్లి పాయలో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పాటు యాంటీ వైరల్ లక్షణాలు కూడా ఉన్నాయి. దీన్ని తీసుకోవడం వల్ల బ్యాక్టీరియా, ఇన్ ఫెక్షన్స్ బారిన పడకుండా ఉంటాం. అలాగే ఉల్లిలో క్యాన్సర్‌ను నిరోధించే లక్షణాలు ఉన్నాయి. ఊపిరి తిత్తులు, రొమ్ము క్యాన్సర్, పెద్ద పేగు సమస్యలు, ఊబకాయం, రక్తపోటు, హైబీపీ, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత సమస్యలు, గ్యాస్ట్రిక్ హైబీపీ వంటివి రాకుండా ఉంటాయి. అదే విధంగా ఆనియన్ తీసుకోవడం వల్ల రక్తం గడ్డకట్టకుండా ఉంటుంది. ఉల్లితో ముఖ్యంగా జుట్టు సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఒత్తుగా పెరుగుతుంది.

**వెల్లుల్లిలో సూపర్ ప్రయోజనాలు:** ఉల్లి పాయలో ఉండే ప్రయోజనాలే వెల్లుల్లిలో కూడా ఉంటాయి. ఇది తీసుకున్నా కూడా అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. వెల్లుల్లి రెబ్బలను పరగడుపున తీసుకుంటే అనేక హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. వెల్లుల్లిని తేనెతో తీసుకుంటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు మన సొంతం. ఇలా ఆయుర్వేద నిపుణుల సలహాలు, సూచన లు తీసుకుంటే వెల్లుల్లితో అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కూడా చెక్ పెట్టవచ్చు.

అయితే ఉల్లితో పోలిస్తే వెల్లుల్లి ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. దీని ఘాటు కారణంగా గుండెల్లో మంట, కడుపులో మంట, వాంతులు, అలర్జీలు, రక్త స్రావం, వికారం, విరేచనాలు, నోటి దుర్వాసన వంటి సమస్యలు వస్తాయి. కానీ ఉల్లిపా యతో ఇలాంటి సైడ్ బెనిఫిట్స్ ఏమీ ఉండవు. అయితే వెల్లుల్లిని తక్కువ మోతాదులో తీసుకుంటేనే ఆరోగ్యా నికి మంచింది లేదంటే అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అభిప్రాయ పడుతున్నారు.

# మెదడు, గుండెల ఆరోగ్యాన్ని పెంచే చాక్లెట్



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.

క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్‌లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్‌ను ఎలా తీసుకోవాలి?

**మెదడు ఆరోగ్యం:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్‌లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్రపోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.

**డయాబెటీస్ అదుపులోకి వస్తుంది:** అదేంటి చాక్లెట్ తీపి కదా? తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా? అయితే డార్క్ చాక్లెట్ మాత్రం రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా ఉపయోగపడుతుందని అంటున్నారు నిపుణులు.

**చర్మానికి రక్షణగా:** డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.

**మూడ్‌ని మార్చుతుంది:** ఒక్కోసారి మనం చాలా ఆందోళన కు గురి అవుతూ ఉంటాము. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాము. మనసు చికాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్‌గా అవుతారు.

**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ అక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్‌ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

# స్త్రీలు 25 ఏళ్ల వయసు వచ్చాక ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి



ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవు తుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచ డానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు:** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.

**ఆరోగ్యకరమైన కొవ్వులు:** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడు తుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.

**ప్రొటీన్:** శరీరంలోని కండరాలను పెంచేందుకు ప్రొటీన్లు చాలా మేలు చేస్తాయి. అంతేకాకుండా జుట్టు, గోళ్ల పెరుగుదలలో ప్రొటీన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాబట్టి ఆడపిల్లలు ప్రొటీన్ ఫుడ్స్ తీసుకోవాలి. మాంసకృత్తులు తినడం వల్ల ఎముకల పటుత్వం పెరగడంతో పాటు శరీరానికి బలం చేకూరుతుంది. గుడ్లు, చీజ్, చికెన్, కాయధాన్యాలు, సోయా ముక్కలు మొదలైనవాటిలో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి.

**ఐరన్:** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఫైబర్:** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# 10 రోజుల్లో శరీర బరువు తగ్గించే జీలకర్ర - సోంపు మిశ్రమం



బరువు ఎలా తగ్గాలి అని అడిగితే అందరు ఇచ్చే సలహా ఎక్కువగా సార్లు తక్కువ మోతాదులో తినాలి మరియు తాగాలి అని. కానీ సహజ సిద్ధంగా బరువు తగ్గాలంటే సహజసిద్ధమైన డిటాక్స్ డ్రింక్స్ శరీరంలోని అధిక బరువుని తగ్గిస్తాయి.

సరైన డైట్‌ని అనుసరించే వరకు శరీరంలోని కొవ్వు అస్సలు తగ్గదు. శరీర బరువును నిజంగా తగ్గించు కోవాలి అనుకునే వారు మరియు అందంగా, స్లిమ్‌గా అవ్వాలి అనుకునే వారు ప్రతిరోజు జీలకర్ర - సోంపు కలిపిన నీటిని తాగాలి. ఇది శరీరాన్ని డిటాక్స్ చేసే జ్యూస్ మరియు పూర్తిగా సహజమైనది. ఈ జ్యూస్ తాగి చాలా మంది తమ శరీర బరువు తగ్గించుకున్నారు.

ఈ జీలకర్ర - సోంపు జ్యూస్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

**జీవక్రియని మెరుగుపరుస్తుంది:** జీవక్రియ లేదా మెటబాలిజం అనేది మన శరీరం యొక్క ఒక రసాయన ప్రక్రియ. శరీర బరువు తగ్గడానికి లేదా పెరగడానికి ఇదే ముఖ్య కారణం. ఎందుకంటే ఇది శరీరంలోని కెలోరీలను వేగంగా తగ్గించడంలో సహాయపడుతుంది. రోజు మంచి అల్పాహారం, భోజనం తీసుకోవడం వల్ల జీవక్రియ స్థాయి సాధారణంగా ఉంటుంది. దీని ద్వారా కేలరీలను తగ్గించుకోవడంలో ఉపయోగ పడుతుంది. జిమ్ యాక్టివిటీస్, సైక్లింగ్ మరియు వాకింగ్ చేయడం ద్వారా బరువు తొందరగా తగ్గుతారు.

**జీర్ణ వ్యవస్థ:** మెరుగైన జీర్ణ క్రియ వ్యక్తి యొక్క ఆరోగ్య స్థితిని తెలియజేస్తుంది. బరువుని తగ్గించుకోవడానికి పరిమితంగా ఆహారాన్ని తీసుకోవడం, జీర్ణక్రియని మెరుగుపరచుకో వడం ఎంతో అవసరం. ఎందుకంటే తిన్న ఆహారం జీర్ణక్రియ సహాయంతో శరీరం అంతటా శక్తి రూపంలో వ్యాపిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ వల్ల శరీరంలో రక్త స్థాయి స్థిరంగా ఉండటమే కాకుండా రక్తపోటు మరియు బరువు నియంత్రణలో ఉంటాయి.

**శరీరాన్ని డిటాక్స్ చేయడం:** ఉదయం లేవగానే సహజ సిద్ధమైన పండ్ల రసాలను తాగడం ఎంతో అవసరం. ఎందుకంటే అవసరం కంటే ఎక్కువగా ఆహారాన్ని తీసుకుంటే మన శరీరంలో జీర్ణక్రియ తగ్గుతుంది. దీని వల్ల శరీరంలో వ్యర్థాల నిల్వ జరిగి శరీర బరువు పెరుగుతుంది. ఈ ప్రక్రియ జరిగే సమయంలో రక్తం మురికిగా మారుతుంది. దీని వల్ల చర్మ సమస్యలు మరియు అనేక వ్యాధులు కలిగే ప్రమాదం ఉంటుంది. కావున శరీరాన్ని డిటాక్స్ చేస్తూ ఉండడం మంచిది.

# జుట్టును వేగంగా పెంచే మందారం, ఉసిరికాయ



నేటి జీవనశైలి సమస్యల్లో జుట్టు రాలడం చాలా పెద్ద సమస్య. మారుతున్న వాతావరణం మరియు వేగవంతమైన జీవనశైలితో, జుట్టు సంరక్షణలో కొన్నిసార్లు వెనకబడుతున్నాం.

మనకు జుట్టు ఎక్కువగా రాలడం ప్రారంభమైనప్పుడు, జుట్టు సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపుతాము. కాబట్టి, మీ తల నుండి వెంట్రుకలన్నీ రాలిపోయే వరకు వేచి ఉండ కుండా, వెంటనే జాగ్రత్తలు తీసుకోవ డానికి ఇది ఉత్తమ సమయం.

జుట్టు రాలడాన్ని నివారించడానికి అనేక చికిత్సలు మరియు మందులు అందుబాటులో ఉన్నప్పటికీ, అద్భుతాలు చేసే కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి. అటువంటి ప్రభావవం తమైన నివారణలలో ఒకటి మందారం మరియు ఉసిరి నూనె మిశ్రమం. పురాతన కాలంలో జుట్టు సంరక్షణలో ఈ పదార్థాలు ముఖ్యమైనవి.

ఇప్పుడు కూడా కొబ్బరి నూనెతో ఈ రెండు పదార్థాలను కలిపి ఉపయోగించడం అత్యంత ప్రజాదరణ పొందిన జుట్టు సంరక్షణ ఉత్పత్తి. జుట్టు రాలడానికి ఈ శక్తివంతమైన హెయిర్ ఆయిల్‌ను ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.

**మందార మరియు ఉసిరి నూనె:** జుట్టు రాలడాన్ని నిరోధించడానికి మందార మరియు ఉసిరికాయ నూనెలో శక్తివంతమైన లాభాలు దాగి ఉన్నాయి. ఈ శక్తివంతమైన కలయిక జుట్టు పెరుగుదలను ఎలా ప్రోత్సహిస్తుందో మరియు ఫోలికల్స్‌ను ఎలా బలోపేతం చేస్తుందో తెలుసు కుందాం.

**కావాల్సినవి:** 1 కప్పు ఎండిన మందార పువ్వులు, 1 కప్పు తాజా లేదా ఎండిన ఆమ్లా (భారతీయ ఉసిరికాయ), కొబ్బరి నూనె 2 కప్పులు.

**తయారీ:** బాణలిలో కొబ్బరి నూనె పోసి, అది కరిగే వరకు తక్కువ వేడి మీద వేడి చేయండి. ఎండు మందార పువ్వులు, ఉసిరికాయలను కొబ్బరినూనెలో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని మిక్స్ చేస్తూ సుమారు 20 నిమిషాలు తక్కువ వేడి చేయండి.

20 నిమిషాల తరువాత, పాన్‌ను వేడి నుండి తీసివేసి, మిశ్రమాన్ని చల్లబరచండి. చల్లారిన తర్వాత మందార పువ్వులు మరియు ఉసిరి యకాయలను వడకట్టి చల్లార్చి నూనెను శుభ్ర మైన బాటిల్ లేదా డబ్బాలో నింపండి. మందార మరియు ఉసిరి నూనె ఇప్పుడు ఉపయోగించడానికి సిద్ధంగా ఉంది.

**ఈ నూనెను ఎలా ఉపయోగించాలి?** నూనెను మీ తలకు మరియు జుట్టుకు అప్లై చేసి కొన్ని నిమిషాల పాటు సున్నితంగా మసాజ్ చేయండి. లోతైన కండిషనింగ్ కోసం కనీసం 30 నిమిషాలు లేదా రాత్రిపూట నూనెను తలకు రాయండి.

తరువాత, తేలికపాటి షాంపూతో గోరువెచ్చని నీటితో మీ జుట్టును బాగా కడగాలి. మంచి ఫలితాలను పొందడానికి వారానికి 2-3 సార్లు ఈ విధానాన్ని పునరావృతం చేయండి.

**మందార మరియు ఉసిరి ఆయిల్ ప్రయోజనాలు:**

**జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది:** మందార మరియు ఉసిరికాయ నూనెలో అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు మూలాలను ప్రేరేపిస్తుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.

**జుట్టు రాలడాన్ని నివారిస్తుంది:** మందార మరియు గూస్‌బెర్రీ ఆయిల్‌లోని సహజ ప్రొటీన్లు హెయిర్ షాఫ్ట్‌ను బలోపేతం చేస్తాయి, చివర్లు చిట్లడం మరియు చీలిపోవడం తగ్గిస్తాయి.

**తలకు పోషణ:** ఈ నూనెలలోని విటమిన్లు మరియు మినరల్స్ స్కాల్ప్‌కు పోషణను అందిస్తాయి, మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు చుండ్రును తగ్గిస్తాయి.

**జుట్టును మృదువుగా చేస్తుంది:** మందార మరియు గూస్బెర్రీ నూనె మీ జుట్టును మృదు వుగా, మృదువుగా మరియు నిర్వహించగలిగేలా చేస్తుంది.

## ఉద్యోగ విధులనుండి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ తొలగింపు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ జోన్ - 1(భీమిలి) బిల్డింగ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న మూర్తిశ్రీ ని ఉద్యోగం నుండి తొలగిస్తూ పట్టణాభివృద్ధి, పురపాలక రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి వై శ్రీలక్ష్మి ఆజ్ఞలు జారీ చేసారు. గతం లో జీవీఎంసీ లో పనిచేసిన సమయం లో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మూర్తిశ్రీ ఆదాయనికి మించి ఆస్తులు కూడబెట్టారనే అభియోగం పై ఏసిపి అధికారులు సోదాలు నిర్వహించి అతనిపై కేసు నమోదు చేసారు. అనంతరం కేసు పై విచారణ జరిపిన విశాఖ లో గల ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం మూర్తిశ్రీ పై ఏసీబీ అధికారులు దాఖలు చేసిన ఛార్జి షీట్ లో అభియోగాలు వాస్తవమే నని ధ్రువీకరించింది. ఈ ఈ నేపథ్యం లో అతనిని ఉద్యోగం నుండి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎన్ఆర్ఈజీఎస్. వర్కర్స్‌ను కలిసిన మలసాల భరత్ కుమార్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అనకాపల్లి మండలం, గొలగం పంచాయతీ, ఎల్లారమ్మ కాలనీ, గొలగం కాలనీ, శంకరం గ్రామం, బట్లపూడి గ్రామం లో గల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారిని మర్యాదపురం కలవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వైస్ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్ల సూరిబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నోట్ల శ్రీనివాసరావు, గొలగం సర్పంచ్ చలపారెడ్డి నాగ నర్సింగరావు, శంకరం సర్పంచ్ పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ, బట్టలపూడి సర్పంచ్ గొంతిన సజావతి, మింది అచ్యుత్, పిల్లల నాగేశ్వరరావు, బొడ్డేడ రామచంద్రరావు, చందక నాగేశ్వరరావు, చూడు చంద్రమోహన్, పాలమరిశెట్టి గంగాధర్, చందన నూకేష్, ఎంపీటీసీ మంత్రి సత్తిబాబు, వైస్ సర్పంచ్ గుడాల తాతబాబు,బోండా సూరిబాబు, మూర్తి, అన్నవరం శ్రీను, బొండా నాగు, పసుపులేటి సన్యాసిరావు, పప్పల ఆదినారాయణ, గున్నూరు రామప్పరావు, వైస్ సర్పంచ్ దొడ్డి నాగేశ్వరరావు, ముమ్మిన అప్పలనాయుడు, ముమ్మినా గణేష్, నోట్ల చంద్రశేఖర్, పందిరి సూరిబాబు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి




విజయనగరం: వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎంతో విలువైన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి కోరారు. మే 13న జరిగే ఎన్నికలకు జిల్లాలో ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు ఆమె తెలిపారు. కలెక్టరేట్ పోర్టికోవద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్తగా ఓటు హక్కు పొందేందుకు మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉందన్నారు. అర్హత ఉన్న వారంతా ఈనెల 14లోగా ఓటు కోసం దరఖాస్తు చేయాలని, వారి దరఖాస్తులను పరిశీలించి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 14లోగా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభిస్తుందన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, హిజ్రాలు, యువత, మహిళలు, పెన్షనర్లు, క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, వారానికి రెండు కార్యక్రమాలు చొప్పున షెడ్యూల్ ను రూపొందించామని వివరించారు. స్వీప్ లో భాగంగా నియోజకవర్గాలు, మండలాల్లో కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, 29న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికే పిఓలు, ఏపీఓలకు శిక్షణ పూర్తయిందని, రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు ప్రత్యేక బృందాలను నియమించామని, క్షేత్ర స్థాయిలో నిఘాను ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు కోటి రూ.54 లక్షలు విలువైన నగదు, మద్యం, వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిఘాను మరింత పెంచుతామని, స్క్వాడ్ ద్వారా క్షేత్ర స్థాయిలో తనిఖీలను ముమ్మరం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, స్వీప్ నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థి వాసు పల్లి కి మద్దతు ఇచ్చింది పెయిడ్ అభిమానులే



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ సిటీ వైడ్ కృష్ణ - మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం జరుగింది.

ప్రస్తుత రాజకీయాలు , ఎన్నికల దృష్ట్యా, అందరికీ మేలు కలిగే విధంగా భావి తరాలకు మంచి భవిష్యత ని ఇచ్చే నాయకత్వం కోసం ప్రణాళికను ఈ పత్రికా సమావేశంలో ప్రకటించారు.

సంఘం ప్రెసిడెంట్ మద్ది రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, దక్షిణంలో హీరో కృష్ణ విగ్రహం ఏర్పాటుకు హామీ ఇచ్చిన కూటమి అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ కి మద్దతు ఇస్తున్నాము అని వెల్లడించారు. హీరో కృష్ణ మరణించి గత 18 నెలలుగా కృష్ణ విగ్రహం ఏర్పాటు చేయలేని వారు మాజీ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ కి మద్దతు ఇస్తామని కొందరు ప్రకటిం చడం హాస్యాస్పదం అన్నారు. వారు పెయిడ్ అభిమానులు, ఆర్టిస్టులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోసియేషన్ లో సభ్యత్వం లేకుండా అభిమాన సంఘం పేరిట మద్దతు ఇవ్వడం చెల్లదు అన్నారు. మూడు సార్లు కృష్ణ విగ్రహం ఏర్పాటుకు కృషి చేసినా, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి హామీ ఇచ్చినా రెండు సార్లు జోన్ 4 సిబ్బంది దిమ్మ కూల్చేశారు అని విచారం వ్యక్తం చేశారు. దక్షిణ లోఇంటికి రూ.20 వేలు వసూలు చేసినా పక్కా ఇల్లు ఇవ్వలేదు అని విచారం వ్యక్తం చేశారు. దక్షిణ నియోజక వర్గంలో తమకు సహకారం ప్రకటించిన వారికి మాత్రమే మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. నగరంలో రెండు అభిమాన సంఘాలు వున్నాయి అని తెలిపారు.

సంఘం ఉపాధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సంఘం తరపున మాత్రమే రాజకీయ పార్టీలు కి మద్దతు ఇవ్వాల్సి వుంటుంది అని పేర్కొన్నారు. తాము ఇంకా ఎవరికీ మద్దతు పలక లేదు. వైసీపీ కార్పొరేటర్లు వాసు పల్లి ఒంటెద్దు పోకడల వల్లనే పార్టీ వీడి వెళ్ళిపోయారు.

మీడియా సమావేశంలో సంఘం సెక్రటరీ ఎన్. మురళీ కృష్ణ , సంఘం నాయకులు పెద్ద రాజు, వాసు, హేమంత్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ లో వామపక్షాలు ప్రాతినిధ్యం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గు నాయుడు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగానూ. సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె. విమల విశాఖ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగానూ పోటీ చేస్తున్నారు.లి ఎల్లమ్మ తోట లో గల సిపిఎం ఆఫీస్‌లో సిపిఎం, సిపిఐ అభ్యర్థుల పరిచయం కోసం రెండు పార్టీలు ఉమ్మడిగా ప్రెస్ మీట్ నిర్వహించాయి.

సిటు రాష్ట్ర అధ్యక్షుడు సీ హెచ్ నరసింగ రావు మాట్లాడుతూ, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి కె.విమల మహిళా సమస్యలు మీద ఎన్నో పోరాటాలు చేశారు అని గుర్తు చేశారు. గాజువాక సిపిఎం అభ్యర్థిగా జగ్గు నాయుడు పోటీ చేస్తున్నారు అన్నారు. వీరిద్దరినీ ప్రజలు గెలిపించాలని కోరారు.

ఏపిలో ఒక ఏజెన్డా తో వామ పక్షాలు ముందుకు వెళ్తున్నాము అన్నారు. ఏపికి హోదా సాధన, పోలవరం నిర్వాసితులకు న్యాయం, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పని చేస్తున్నాము. పబ్లిక్ సెక్టార్ వల్లనే ప్రజలకు మేలు జరుగుతుంది. తన విద్యార్థి దశలో సిటీ బస్సుల జాతీయ కరణ చేసాము అని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ వాటాలు అమ్మకుండా చేయడం లో వామపక్షాలు విజయం సాధించింది అన్నారు. కార్మిక వర్గ సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఇద్దరు సిపిఎం, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి ప్రైవేటీకరణ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. టీడీపీ, వైసిపి కూడా ఇవే విధానాలు అనుసరి స్తున్నారు. గత అసెంబ్లీ లో వామ పక్ష అభ్యర్థులు లేక ప్రజలు తీవ్రంగా నష్ట పోయారు అని విచారం వ్యక్తం చేశారు. ఇండియా కూటమి పొత్తు లో భాగంగా వామపక్షాలు పోటీ చేస్తున్నాయి అన్నారు.

సిపిఐ (యం) కార్యదర్శి, పైడి రాజు మాట్లాడుతూ, వచ్చే ఎన్నికలు ఎంతో కీలకం అన్నారు. బిజెపి ప్రభుత్వం గత పదేళ్ళలో చేసింది ఏమీ లేదు. ఏటా రెండు లక్షల ఉపాదీ అమలు చేయ లేదు. విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో సీపీఐ తరపున విమల పోటీ చేస్తున్నారు అని తెలిపారు. ఎం పి అభ్యర్థి రూ.వంద కోట్లు, ఎమ్మెల్యే అభ్యర్థి 50 కోట్లు ఖర్చు చేస్తే ప్రజా సేవ ఎలా చేస్తారు అని ప్రశ్నించారు.

విశాఖ పశ్చిమ అభ్యర్థి ఏ. విమల మాట్లాడుతూ, అసెంబ్లీ లో వామపక్ష ఎమ్మెల్యే లేక పోవడం వల్ల ప్రజా సమస్య మీద ప్రశ్నించే వారే కరువయ్యారు. బిజెపి మత తత్వ పార్టీ అని దుయ్యబట్టారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడు తున్న ట్టు తెలిపారు.

గాజువాక సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గు నాయుడు మాట్లాడుతూ, తమను గెలిపించి అసెంబ్లీ లో వామ పక్ష ప్రాతినిధ్యం కల్పించాలి అని కోరారు. గాజువాక లో కాలుష్యం బాగా పెరుగుతోంది అని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం కార్మిక చట్టాలు కాల రాస్తుంది అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కొణతాలకు అడుగడుగున నీరాజనాలు

### కొణతాలను గెలిపించుకు తీరుతామంటున్న జనసైనికులు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో గల గొలగాం , అక్కిరెడ్డిపాలెం గ్రామాల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ పర్యటిస్తూ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కొణతాల తో పాటుగా ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ , మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహిళ కార్యకర్తలు కొణతాలకు హారతులు ఇస్తూ పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఈ వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా కనీసం రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో మన ప్రాంతం ఎమ్మెల్యే కోడి గుడ్డు అమర్నాథ్ పరిశ్రమల మంత్రి అయి కూడా ఏ ఒక్క పరిశ్రమను తీసుకురాలేకపోయాడని అన్నారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో విద్యార్థులకు పూర్తిగా ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీలకు చెల్లించేవారని జగన్మోహన్ రెడ్డి అధికారం రాకముందు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కుటుంబానికి ఒక్కరికి మాత్రమే చెల్లించడం జరిగిందని అందులో కూడా కొంతమందికి వచ్చాయని కొంతమందికి రాలేదని ఎద్దేవా చేశారు. . రేపు మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే మన రాష్ట్రం మన ప్రాంతం అభివృద్ధి దిశలో పయనించాలంటే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి వీరిద్దరికీ తోడుగా జనసేనని పవన్ కళ్యాణ్ ముగ్గురు త్రిమూర్తుల్లా కలవడం మనకు మంచి శుభ పరిణామమని ఈ త్రిమూర్తులు దగ్గర ఏ శక్తులు పని చేయవని కచ్చితంగా మన ప్రభుత్వ ఏర్పడుతుందని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ప్రాంత సమస్యలపై మీ ప్రాంత నాయకులతో చర్చించి కచ్చితంగా అమలుపరిచే విధంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, కమలం గ్లాస్ గుర్తులు పై ఓటు వేయాలని ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తలారి కాశీనాయుడు , చీకటి రాంబాబు , మింది రాము , నారపిన్ని చంద్ర శేఖర్ , తలారి నూక రాజు , బొండా నూక రాజు , అక్కి రెడ్డి రమణ బాబు , కర్రి రమణమ్మ , శివాజీ , కాశీ వరహాలు ప్రతి ఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బయ్యవరం హెరిటేజ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడి అనకాపల్లి ఉషా ప్రైమ్ హాస్పిటల్ మరియు ఎన్టీఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అనకాపల్లి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ పరామర్శించారు. ఇటువంటి ప్రమాదం జరగడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ క్షత గాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ఎటువంటి సహాయం కావాలన్నా కూటమి పార్టీ తరపున తరపున ముందుంటామని క్షతగాత్రులకు హామీ ఇచ్చారు.

## విశాఖ తూర్పు నుంచి జనసేన లో చేరిక



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సమక్షంలో తూర్పు నియోజకవర్గంకు చెందిన వైసిపి నేత మొల్లి వెంకట నాగేశ్వరరావు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

పవన్ కళ్యాణ్ ఆశయ సాధన లో భాగంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. 35 వార్డ్ ప్రచారం లో వున్న వంశీకృష్ణ గారికి సంఘీభావం తెలిపి , పార్టీలో చేరారు. కార్యక్రమంలో పలువులు నాయకులు పాల్గొన్నారు.

## నగరంలో ఘోర రోడ్ ప్రమాదం మృతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రామాటకీస్ మీదగా సిరిపురం టేనెట్ ఎదురుగా శ్రీ లక్ష్మి గణపతి గుడి వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్ర వాహనం పై వెళుతున్న రాజకుమార్‌ను ఢీకొట్టడం వలన వెంటనే మృతి చెందాడు.విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ ఏడిసిపిఆర్ శ్రీనివాస్ ట్రాఫిక్ సీఐ అమ్మినాయుడు ట్రాఫిక్ సిబ్బంది.

విజయనగరం జిల్లా వేపాడ మండలం కృష్ణరాజాపురం చెందిన రాజకుమార్ (30) వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. రాజకుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

ట్రాఫిక్ సిఐ అమ్మినాయుడు..కావేరి ట్రావెల్స్ బస్సు బస్సు డ్రైవర్ క్లీనర్ ని ఇద్దరినీ అదుపులో తీసుకున్నారు.

## శ్రీ గాయత్ర్యైనమః

శ్రీ గాయత్రీ మాత ఆదేశంగా, గురుదేవులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీరామ చంద్ర మూర్తి గారు, సంధ్యావందన అభ్యసన శిక్షణ సమితి ద్వారా సంకల్పిత, శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞ హవనం మహాపూర్ణాహుతి.సాంప్రదాయ బద్ధంగా తాటి ఆకుల పందిళ్ళలో 24 హెూమగుండ ములలో 2400 మంది ఋత్విక్కులు, 24 మంది నిష్ణాతులైన వేద పండితుల ఆధ్వర్యంలో, స్కాందపురాణం, పద్మపురాణం, శ్రీ గాయత్రీ శంకర భాష్యంలో నిర్దేశించిన విధంగా శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞ హవనం పూర్ణాహుతి.

2024 జూలై నెల తేదీ 27-31 వరకు 5 రోజుల కార్యక్రమంగా శ్రీ రామజన్మభూమి, శ్రీ రామచంద్రులు సుమారు 11 వేల సంవత్సరాలు నడయాడి పరిపాలించి అంతిమంగా సరయూ నదిలో ప్రవేశించి అంతర్ధానమయిన పవిత్ర క్షేత్రం అయోధ్యలో జరుగుతుంది.

అంతే కాకుండా, ప్రస్తుతం సమాంతరంగా జరుగుతున్న శ్రీ మద్వాల్మీకి రామాయణ పారాయణకు సంబంధించి శ్రీ రామ కళ్యాణం, శ్రీ రామ సామ్రాజ్య పట్టాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఇత్యాది కార్యక్రమాలు, మహిళలచే కుంకుమార్చనాది అనేక కార్యక్రమాలు ఆ ఐదు రోజుల్లో అయోధ్యలో జరుగుతాయి.

కనీసం వేయి మందితో సరయూతీరంలో సామూహిక సంధ్యావందనం, పూర్ణాహుతి తర్వాత సరయూ నదిలో సామూహిక అవభృత స్నానం.

**ఇవే కాకుండా:**

ఒక పక్క రామాయణ పారాయణం, ఒకచోట హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణ, మహిళలచే నిరంతర లలితా సహస్రనామ పారాయణ, మహిళలే కుంకుమార్చనలు.

అయోధ్య.... పరమ ముక్తి ధామంలో ఒక ఆధ్యాత్మిక అమృతవాహిని లోకం అవుతుంది మన ప్రాంగణం.

ఐదు రోజుల్లో కనీసంగా 25 వేలమందికి సమారాధన....

నభూతో నభవిష్యతి అనేవిధంగా అయోధ్య మహా పుణ్యక్షేత్రంలో జరగబోయే కార్యక్రమంలో పాల్గొనడం మన పూర్వజన్మ సుకృతం మాత్రమే.

ఇటువంటి మహత్తర కార్యక్రమంలో మీకు తోచిన ఆర్థిక సహాయం అందించమని మనవి.

# గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గతంలో అనేక దఫాలుగా వినతలు, ఆందోళనలు చేసినా యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా గత 3రోజుల నుండి అదానీ గంగవరం పోర్టు కార్మికులు తమ వేతనాలు పెంపుకోసం గతంలో యాజమాన్యం ఇచ్చిన హామీలు, ఉద్యోగ భద్రత, రిఫరల్ హాస్పిటల్‌కోసం ఆందోళన చేస్తున్నారు. నేడు గంగవరం పోర్టు పూర్తిగా స్తంభించిపోయింది. యాజమాన్యం తక్షణం కార్మికులతో చర్చించి వేతనాలు పెంపు, గత హామీలు అమలుకు చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, పోర్టు కార్యకలాపాలన్నింటినీ పూర్తిగా స్తంభింపజేస్తామని యాజమాన్యాన్ని సిఐటియు హెచ్చరిస్తున్నది.

డా. గంగారావు మాట్లాడుతూ గత 15 యేళ్ళుగా గంగవరం పోర్టులో వివిధ సెక్షన్‌లలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు ప్రస్తుత అధిక ధరలతో బ్రతకడం కష్టంగా వుంది. చాలి చాలని జీతాలతో కనీసం ఇంటి అవసరాలు, పిల్లలు చదువులు, మెరుగైన వైద్యం చేయించుకోలేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు డ్యూటీకి వెళ్ళిన కార్మికుడు బయటకు బ్రతికి వస్తాడోలేదో అనే భయాందోళనతో ఉంది. పోర్టులో విషపూరితమైన దుమ్ము ధూళి మధ్య కార్మికులు పనిచేస్తున్నారు. అనారోగ్యం పాలైతే వైద్యం కోసం కార్మికులు గేటు ముందు ఆందోళన చేయాల్సిన పరిస్థితి దాపురించింది. కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అనేక మంది కార్మికులు ఈఎస్ఐ పరిధి దాటిపోతున్నారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించి, మెరుగైన వైద్యం, రిఫరల్ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని, ఈ ఏడాది ఇవ్వబోయే ఇంక్రిమెంట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా విశాఖ పోర్టుకు సమానంగా వేతనాలు పెంచాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. అదాని యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అక్రమ చర్యలకు పాల్పడినా, బెదిరించినా, ఎంత నిర్బంధం ప్రయోగించినా పట్టు సడలకుండా 64 రోజులు పాటు నిర్వాసిత కార్మికుల పోరాటం స్ఫూర్తిదాయకం. పర్మినెంట్ కాంట్రాక్ట్, ఇతర కార్మికులంతా ఐక్యంగా పోట్లాడాలి.

**డిమాండ్స్ :**

1. ఇంక్రిమెంట్‌లో కార్మికులకు కనీసవేతనం రూ.36,000/- లుగా నిర్ణయించి అమలు చేయాలి. పే షిప్‌లు ప్రతి నెల ఇవ్వాలి.
2. విశాఖపోర్టులో కార్మికులకు సమానంగా గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికులకు వేతనాలు పెంచాలి. అన్‌స్కిల్డ్ కి 28,990 రూ.లు, సెమిస్కిల్డ్ 31,460రూ.లు, స్కిల్డ్‌కి 32,760 రూ.లు, హైలీస్కిల్ 35,620 రూ.లు గా బేసిక్ గా నిర్ణయించాలి. వీటికి అదనంగా వారి యొక్క సర్వీసును బట్టి ప్రతిఏడాదికి చెల్లించే ఇంక్రిమెంట్ని డిఏను కలపాలి.
3. ప్రతి 5సం॥రాలకు ఒకసారి డిఎను బేసిక్‌లో మెర్జిచేసి ఇవ్వాలి.
4. అధికారుల నుండి అందరినీ పాత సర్వీసును కొనసాగిస్తూ ఎజిపిఎల్ మార్చాలి. షాప్స్ & ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కాకుండా ఫ్యాక్టరీ చట్టం క్రింద తీసుకురావాలి.
5. పోర్టులో మరణించిన కార్మికులకు, అంగవైకల్యం చెందే కార్మికులకు తక్షణం సమగ్రమైన నష్టపరిహార ప్యాకేజీని ప్రకటించాలి. వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డ్యూటీలో చనిపోయిన వారికి 40లక్షలు, సాధారణ మరణానికి 25లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి. దుమ్ము, ధూళి అలవెన్స్‌లు, నైట్ డ్యూటీ అలవెన్స్‌లు ఇవ్వాలి.
6. విశాఖపట్నం పోర్టు, స్టీల్ ప్లాంట్లో ప్రత్యేకంగా హాస్పిటల్స్ & మెడికల్ పాలసీ వుంది, మన పోర్టులో ప్రత్యేక మెడికల్ పాలసీని ప్రవేశపెట్టాలి. మెడికల రియంబర్స్‌మెంట్, రిఫరల్ హాస్పిటల్ సౌకర్యం ద్వారా హెల్త్ స్కీంను ప్రకటించాలి.
7. డ్యూటీకి ముందు తరువాత ఒక గంట సమయం డ్యూటీ క్రింద ఎటువంటి యాక్సిడెంట్స్ అయిన పరిగణలోనికి తీసుకోవాలి.
8. అన్ని రకాల కార్మికులకు 8 గంటలు మాత్రమే పని చెయించాలి. ఇప్పటికే రెండు సెక్షన్లలో అమలు చెస్తున్న 12 గంటల పని నుంచి 8 గంటలకు మార్చాలి.
9. ప్రతి సంవత్సరం 20శాతం బోనస్ ఇవ్వాలి.
10. ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా ప్రమోషన్ ఇవ్వాలి. చదువుకున్న వారికి వారి చదువులను బట్టి ట్రైనింగ్ ఇచ్చి వారికి ప్రొమోషన్స్ ఇవ్వాలి.
11. ఒకే రకమైన పని చేస్తున్న వారందరికీ సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలి. సీనియర్‌కి అదనమైన ఇంక్రిమెంటు ఇవ్వాలి.
12. గతంలో అంగీకరించిన అంశాలను అమలు చేయాలి. యూనియన్ కి ఆఫీస్ కేటాయించాలి.
13. కాంట్రాక్ట కార్మికులకు కనీసవేతనాలు, పిఎఫ్., ఇఎస్ఐ, శెలవులు అమలు చెయ్యాలి. కాంట్రాక్టు కార్మికులకు కనీసం వేతనం 26,000/- ఇవ్వాలి.
14. పోర్టు కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం కాంట్రాక్టర్లు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. డిఏ అమలు చేయాలి. స్టీవ్ డోర్, మోటార్ ట్రాన్స్‌పోర్టు, ఫెర్టిలైజర్స్ గొడౌన్స్ తదితర కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ గేట్ పాస్‌లు మంజూరు చేయాలి. నియామక పత్రాలు కాంట్రాక్టర్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. నెలవారీ జీతాలు చెల్లించాలి. ప్రతి సంవత్సరం కాంటాక్టర్లు బోనస్ చెల్లించాలి.ప్రమాద బీమా సౌకర్యం కార్మికులందరికీ వర్తింపచేయాలి. ఇఎస్ఐ, పిఎఫ్, శెలవులు ఇతర స్టాట్యుటరీ బెనిఫిట్స్ అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. పర్మినెంట్ చేయాలి.
15. సబ్సిడీతో కూడిన క్యాంటీన్ సౌకర్యం కల్పించాలి.

## ఆంధ్రప్రదేశ్‌లో తమ తాజా గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లో తమ తాజా గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ వినియోగదారుల కోసం మరుసటి రోజు కిరాణా డెలివరీలను సాధ్యం చేయనుంది.

విలువ-ఆధారిత కిరాణాకు పెరిగిన డిమాండ్ కారణంగా, ఆంధ్రప్రదేశ్లో ఇది ఫ్లిప్‌కార్ట్ యొక్క రెండవ కిరాణా ఫుల్ ఫిల్మెంట్ కేంద్రంగా నిలిచింది. ఇది అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, శ్రీకాకుళం మరియు విజయనగరంతో పాటు విశాఖపట్నం అంతటా వినియోగదారులకు మరుసటి రోజు కిరాణా డెలివరీలను అందించటం సాధ్యం చేస్తుంది.

దాదాపు 77,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ కొత్త ఫుల్ ఫిల్మెంట్ కేంద్రం దాదాపు 1,000 ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, వేలాది చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈలు మరియు స్థానిక వ్యవసాయ సంఘాలకు మార్కెట్ అవకాశాలను సులభతరం చేస్తుంది.

స్థానిక వినియోగదారుల పరిగణలోకి తీసుకోవటం తో పాటుగా , ఫ్రీడమ్, హెరిటేజ్ వంటి అనేక రకాల స్థానికంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్లను మరియు డైరీ, గుడ్లు, చాక్లెట్లు, స్టేపుల్స్, క్లీనింగ్ ఎయిడ్స్ మరియు మరిన్నింటిని ఈ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రం అందిస్తుంది.

విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - ఏప్రిల్ 10, 2024: భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో తన కిరాణా ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తరించింది, స్థానిక వినియోగదారులకు మరుసటి రోజు (నెక్స్ డే) కిరాణా డెలివరీలను అందిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ తమ స్థానిక వినియోగదారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ఫ్రీడమ్ మరియు హెరిటేజ్ వంటి ప్రముఖ ప్రాంతీయ బ్రాండ్ల క్యూరేటెడ్ శ్రేణిని అందిస్తుంది, అలాగే డైరీ, గుడ్లు, చాక్లెట్లు, స్టేపుల్స్, క్లీనింగ్ ఎయిడ్స్ మరియు మరిన్ని వంటి వర్గాల నుండి 6,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను అందిస్తుంది. .

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ గమ్యస్థానాలలో విశాఖపట్నం ఒకటి మరియు ఆన్లైన్ కిరాణా సామాగ్రి కోసం ప్రధాన మార్కెట్ గా వెలుగొందుతుంది. గత కొద్ది సంవత్సరాలుగా, తమ కిరాణా అవసరాలకు సౌలభ్యం మరియు విలువకు ప్రాధాన్యతనిస్తూ వివిధ విభాగాల నుండి వినియోగదారుల ప్రవాహాన్ని ఈ నగరం నుంచి చూసింది. విస్తృతమైన విలువ ఎంపికను ఫ్లిప్కార్ట్ అందిస్తున్నందున, ఇది స్థానిక వినియోగదారుల నుండి కిరాణా డిమాండ్ ను , రోజువారీ ఆర్డర్లలో బలమైన వృద్ధిని సాధించింది, ఇది విజయవాడ తర్వాత రాష్ట్రంలో రెండవ గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించటానికి దారితీసింది.

## ప్రజా శాంతి పార్టీ గుర్తు కుండ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తమ పార్టీ కి ఎన్నికల సంఘం కుండ గుర్తు కేటాయించినట్టు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ పేర్కొన్నారు. ఆయన రైల్వే న్యూ కాలనీ లో గల పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ కి కుండ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం అధికారులు, హై కోర్టు న్యాయ మూర్తులకు ధన్య వాదాలు తెలిపారు. కుండలు తయారు చేసే కుమ్మరి మాదిరిగానే తాను కూడా ప్రజలు జీవితాలు తీర్చి దిద్దుతా మన్నారు. ఫ్యాన్లకు ఉరి వేసుకుని చనిపోయినట్టు తెలిపారు. గ్లాసులు పగిలి పోయాయి. సైకిళ్లకు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. కోర్టులో కేసు వేసి కుండ గుర్తు సాధించాను అన్నారు. ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి స్టీల్ ప్లాంట్ అనుబంధంగా వెయ్యి కంపెనీలు ద్వారా ఉపాధి కల్పిస్తాం అన్నారు. ప్రజలు మోడీ, కేసీఆర్, జగన్ కు అవకాశం ఇచ్చారు. ప్రజా శాంతి పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరారు. ప్రధాన పార్టీల్లో టిక్కెట్లు రానీ వారు తమ పార్టీలో చేరడానికి వస్తున్నారు. రుషి కొండలో కొండ మాయం చేశారు. కుటుంబ, కుల పాలనకు చరమ గీతం పాడాలి అన్నారు. స్టీల్ ప్లాంట్ భూములను అమ్మేస్తున్నారు. కంపెనీలు అహ్మదా బాద్ తరలి పోతు న్నాయి. ఆధ్యాత్మిక, డిల్లీ, ప్రజల బటన్లు తన వద్ద వున్నాయి అన్నారు. బొత్స సత్యనారాయణ కుటుంబం అక్కడ దోచుకుని ఇప్పుడు విశాఖ వచ్చారు అని ఆరోపించారు.

మీడియా సమావేశంలో పార్టీ నాయకులు యేసు పాదం, శుభాకర్, బాబు రావు, జిలు కర రవి కుమార్, బాబుజి రావు, పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికై చిత్తశుద్ధిగా నిలవండి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర మేనిఫెస్టో 2024ను ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ గిరిజన సంఘం భవనంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మహేష్, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ అజ శర్మ, యుటిఎఫ్ నాయకులు చిట్టిబాబు, దేవుడు, రఘునాథ్, స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు కే వెంకట్రావు తదితరులు ఆవిష్కరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు ఈ మానిఫెస్టోలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక తెలియజేసింది.

అపారమైన వనరులున్న ఉత్తరాంధ్ర నేటికీ వెనుకబాటులో ఉండడానికి ప్రధాన కారణం పాలకులు నిర్లక్ష్యం తప్ప మరోకటి. కాదు ఈ ప్రాంతం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి కాకుండా, తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేయడం అత్యంత విచారకరం. ఈ ప్రాంతాన్ని గత పదేళ్ళలో ఏమాత్రం అభివృద్ధి సాధించకుండా పాలకులు అవకాశ వాదం ప్రదర్శించారు. రాష్ట్ర విభజన చట్టం అమలు చేయలేదు. దీనివల్ల ఈ పదేళ్ల కాలంలో ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటులోకే నెట్టబడింది. ఇది చాలా దున్నట్లు కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను అమ్మేయాలని నిర్ణయించింది. వివిధ ప్రాజెక్టుల పేరుతో ఉత్తరాంధ్రలో విస్తారంగా ఉన్న అటవీ భూములను కాజేసి గిరిజ నులను రోడ్లమీద నట్టాలని చూస్తోంది. సముద్రంతో సహా సహజ వనరులు అన్నిటిని కార్పొరేట్ పరం చేస్తోంది. ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడవలసిన తెలుగుదేశం పార్టీ, జనసేన ఆ పని చేయకపోగా రాష్ట్రానికి తయారైన ద్రోహం చేసిన బిజెపితో జతకట్టారు. విభజన చట్టాన్ని అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపికి సహకరించాలా రాష్ట్ర వైసిపి జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అందువల్ల రాష్ట్రంలోని ఈ మూడు ప్రధాన పార్టీల అవకాశవాదాన్ని ఎండగట్టి ప్రత్యామ్నాయం వైపు ప్రజల ఆలోచించాలని, ఈ సదస్సులో అజ శర్మ పిలుపునిచ్చారు.

## జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మిశ్రా



**విజయనగరం:** రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా శుక్రవారం జిల్లాలో పర్యటించారు. ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్వాగతం పలికారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు తీసుకున్న చర్యలు, సీజర్ మేనేజ్‌మెంట్, ఎన్నికల శిక్షణ తదితర అంశాలను, తన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు కోటి,54 లక్షల రూపాయల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జిల్లాలో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకున్న చర్యలను ఎస్‌పి దీపిక వివరించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, తనిఖీలకు సంబంధించిన అంశాలను తెలిపారు.

ఎన్నికల కంట్రోల్ రూమును పరిశీలకులు మిశ్రా సందర్శించారు. వివిధ విభాగాల పనితీరును, ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఎంసిఎంసి, కంప్లయింట్ సెల్, 24 గంటల కాల్ సెంటర్, సి విజిల్ తదితర విభాగాల పనితీరుపై మిశ్రా ఆరా తీశారు.

ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రంలో విజయలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విజయ లక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు. శు క్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ విజయలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను పరిశీలించిన అబ్జర్వర్



**విజయనగరం:** ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా శుక్రవారం సందర్శించారు. వివిధ నియోజకవర్గాల మ్యాపులు, వాటిపై పొందుపరిచిన అంశాలను ఆయన తికలించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, డిఐపిఆర్‌ఓ డి.రమేష్ ఇతర అధికారులు కూడా ఉన్నారు.









# ఈవీఎం గోడౌన్స్ సీల్ తెరిచిన అధికారులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** పాత డెయిరీ ఫారం వద్ద గల చిన్నగదిలి ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ దగ్గరలో గల ఈ వి ఎమ్స్ గోడౌన్ నోడల్ ఆఫీసర్, భీమిలి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో గోడౌన్ సీల్ పొలిటికల్ పార్టీ నాయకులు సమక్షంలో తెరిచారు. తరువాత గోడౌన్‌లో మిషన్స్ సంఖ్య పార్లమెంట్ పరంగా, అలాగే నియోజక వర్గ పరంగా ఇంజనీరింగ్ కాలేజీకి తరలించే క్రమంలో కలెక్టర్ ఏ.మల్లిఖార్జున కంప్యూటర్‌లో లాక్ అందరి సమక్షంలో ఓపెన్ చేయడం జరిగింది. ఆ తరువాత వారం, వారం రాజకీయ ప్రతినిధులతో మీటింగ్ ఎమ్ ఆర్ ఓ ఆఫీస్‌లో జరుగనుంది. ఈ కార్యక్రమం లో బిజెపి కిసాన్మోర్చా స్టేట్ బ్యాంకింగ్ సెల్ కన్వీనర్ కెవి రమణ, రవిరెడ్డి - వై ఎస్ ర్ సిపి, స్టేట్ జి ఎస్ జిల్లా ఆప్ నాయకులు కెఎమ్ రాజు, టిడిపి బత్తుల రాజశేఖర్, బిఎస్‌పి రాజు అనేక మంది రెవిన్యూ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# విశాఖలో జరుగుతున్న కోడ్ అవకతవకలపై ఫిర్యాదు చేశాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగన్ రెడ్డి మాట తప్పి మద్యం ఏరులై పారిస్తున్నాడు అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు శుక్రవారం విశాఖ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో బాబ్జీ మాట్లాడుతు మాట ఇస్తే మడమ తిప్పను అని చెప్పిన జగన్ రెడ్డి మద్య నిషేదం పేరు చెప్పి మద్యం ఏరులై పారిస్తున్నాడు అని ఎద్దేవా చేశారు.

దశల వారీగా మద్య నిషేధం పేరు చెప్పి దశలు వారీగా పెంచారు. ఉపాధ్యాయులను వైన్ షాప్‌లు దగ్గర నిల బెట్టిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. బెవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి ఎన్నికలో మద్యం పంపిణీ చేసే బాధ్యతలు తీసుకున్నారు. ఎన్నికలో మద్యం పంపిణీ చేసి గెలవాలి అనుకుంటున్నారు అని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నెలకొల్పారు.

విశాఖ జీవీఎంసీ యుసిడి పీడి పాపు నాయుడు విశాఖ వైకాపా కార్యకర్తగా పని చేస్తున్నాడు విశాఖలో అర్ పీ లను ప్రభావితం చేస్తున్నాడు అని ఆరోపించారు.

విశాఖలో జరుగుతున్న కోడ్ అవకతవకలుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం అని చెప్పారు. బిజెపి అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు మాట్లాడుతూ ఇచ్చిన వేలాది హామీలు వైసిపి తుంగలోకి తొక్కారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి ఓట్లు కొనుగోలు చేయాలనే వ్యూహం తోనే నడుచుకున్నారు. కొవిడ్ సమయంలో మద్యం దుకాణాలు తగ్గించామని చెప్పి బార్లను పెంచి మద్యం పంపిణీ చేశారు. రెండు నెలల ముందే అధికార వైకాపా మద్యం నగదు నియోజక వర్గాలకు పంపిణీ చేసారు అని అన్నారు సమావేశంలో బిజెపి జనసేన నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా బిజెపి అధ్యక్షులు మేడపాటి రవీంద్రారెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బత్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కొణతాల బాబురావు మృతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండల పరిషత్ పూర్వపు అధ్యక్షుడు కొణతాల బాబురావు శుక్ర వారం తెల్లవారుజామున మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో ఆయన స్వగృహంలోనే తుది శ్వాస విడిచారు. .1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీ క్రియాశీలక కార్యకర్తగా రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అనకాపల్లి శాసనసభకు కూడా ఆయన పేరును ముందుగా పార్టీ ప్రకటించినప్పటికీ తరువాత మార్పు చేజారింది ఎన్టీఆర్‌కు నమ్మిన బంటుగా వ్యవహరించారు అనంతరం అనకాపల్లి ఎంపీపీగా పోటీ చేసే అవకాశం కల్పించారు బాబురావు విజయం సాధించారు అనకాపల్లి ఎంపీపీగా పనిచేశారు గవరపాలెం శతకం పట్టు ప్రాంతానికి చెందిన బాబురావు మంచి వక్త నిరాడంబరుడుగా పేరొందారు. రాజుపాలెం సూర్యనారాయణమూర్తి దేవాలయం నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారు. మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు కొణతాల రామకృష్ణ వంటి వారితో కలిసి పనిచేశారు ఆయన మరణంతో గవరపాలెం ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి. పలువురు నాయకులు పెద్దలు స్థానికులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయనకు భార్య కుమారుడు ఉన్నారు. గవరపాలెం స్మశాన వాటికలో శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి.

# మిషన్ సారథి భారత సంతతి వ్యక్తి



ఇటీవల సూర్యగ్రహణం సందర్భంగా అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా' మూడు పరిశోధక రాకెట్లను విజయవంతంగా ప్రయోగించింది. సూర్యగ్రహణం వేళ భూగ్రహంపై సూర్యకాంతి మసకబారినప్పుడు ఎగువ వాతావరణం ఎలా ప్రభావితమవుతుందో అధ్యయనం చేసేందుకు ఈ ప్రయోగం చేపట్టింది. ఈ మిషన్‌కు సారథ్యం వహించింది భారత సంతతి వ్యక్తే కావడం విశేషం. ఆయనే ఆరోహ బడ్జాత్యా నాసా ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.

"ఫ్లోరిడాలోని ఎంబ్రీ-రిడిల్ ఏరోనాటికల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ ఫిజిక్స్ ప్రొఫెసర్ ఆరోహ ఈ మిషన్‌కు నేతృత్వం వహించారు. ఆయన అదే యూనివర్సిటీలోని స్పేస్, ఎట్మాస్ఫియరిక్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్ డైరెక్టర్‌గా ఉన్నారు" అని నాసా తెలిపింది. వర్జీనియాలోని వాలోప్స్ ప్రయోగ కేంద్రం నుంచి 'ఎట్మాస్ఫియరిక్ పెర్టర్బేషన్స్ అరౌండ్ ఎక్లిప్స్ పాత్' పరిశోధక రాకెట్లను ప్రయోగించారు. గ్రహణానికి 45 నిమిషాల ముందు, గ్రహణం సమయంలో, ఆ తర్వాత 45 నిమిషాలకు వీటిని ప్రయోగించారు. ఆ సమయంలో శాటిలైట్ కమ్యూనికేషన్‌కు కీలకమైన అయనోస్ఫియర్‌లోని మార్పులను ఈ రాకెట్లలోని పరికరాలు నమోదు చేశాయి.

ఆరోహ తండ్రి అశోక్‌కుమార్ కెమికల్ ఇంజినీర్, తల్లి రాజేశ్వరి గృహిణి. ముంబయి, హైదరాబాద్, జైపుర్, పిలానీ, సోలాపుర్ తదితర ప్రాంతాల్లో విద్యాభ్యాసం సాగింది. సోలాపుర్‌లోని వాల్‌చంద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 2001లో అమెరికాకు వెళ్లిన ఆయన యూటా స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు. అదే విశ్వవిద్యాలయం నుంచి స్పేస్‌క్రాఫ్ట్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో పీహెచ్‌డీ పట్టా పొందారు. "ఆరు నెలల్లో ఆరు క్లిష్టమైన రాకెట్ మిషన్లు నిర్వహించేలా సహకరించిన తోటి పరిశోధకులు, నాసాకు కృతజ్ఞతలు" అని లింక్డ్ఇన్‌లోని పోస్ట్‌లో ఆరోహ తెలిపారు.

# పలువురు వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మునిసిపాలిటీ పరిధిలోని పెదపల్లి సచివాలయంలో సుమారు 15మంది వాలంటీర్లు ముకుమ్మడిగా రాజీనామా చేశారు.శుక్రవారం సచివాలయ కార్యాలయంలో వారు రాజీనామా చేసినట్లుగా ప్రకటించారు.అదే విధంగా మండలంలో గల పలు గ్రామ సచివాలయ పరిధిలలో పనిచేస్తున్న వాలంటీర్లు తమ రాజీనామాలను మండల కేంద్రంలో గల ఎంపిడిఓకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు విజయానికి తాము కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేగా అవంతిని, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి ఎమ్మెల్యేగా మళ్లీ అవంతి శ్రీనివాసరావే విజయం సాధిస్తారని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జోస్యం చెప్పారు. ఈ ఐదేళ్లలో భీమిలి ప్రాంతానికి రూ.కోట్లాది పనులు చేపట్టిన ముత్తంశెట్టినే జనం ఆదరిస్తున్నారని కొనియాడారు. విశాఖ ఉత్తర ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు ఆ ప్రాంతానికి ఐదేళ్లలో ఏం చేశారో చెప్పాలని, మళ్లీ ఏ ముఖం పెట్టుకుని భీమిలికి వచ్చారని ఆమె ప్రశ్నించారు. మధురవాడ స్టేడియం సమీపంలోని శుక్రవారం అవంతి కోసం మరో పార్టీ కార్యాలయం ప్రారంభమైంది. కార్యక్రమానికి విచ్చేసిన మేయర్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పే కూటమి అభ్యర్థుల్ని నమ్మొద్దన్నారు. సీఎం జగన్ చొరవతో విశాఖ ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో పాలనా రాజధాని కూడా కాబోతోందని, ఇవన్నీ తెలుసుకుని ప్రజలంతా ఎమ్మెల్యేగా అవంతిని, ఎంపీగా బొత్స ఝాన్సీ గెలిపించాలని ఓటర్లను ఆమె ఈ సందర్భంగా అభ్యర్థించారు. కార్య క్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కిల్లో రంగారావు (రాజన్) ప్రకటనలకి జనసేన పార్టీకి సంబంధం లేదు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు నియోజకవర్గంలో తక్కువ సమయంలో ఎక్కువ గుర్తింపునిచ్చి సముచిత స్థానం కల్పించినప్పటికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయానికి, పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఆలోచన చేసి అవకాశవాదిగా జనసేనపార్టీలో ఉంటూ బీసీవై పార్టీలోకి చేరడానికి జనసేనపార్టీని ఉపయోగించుకున్న కిల్లో రంగారావు అలియాస్ రాజన్ బీసీవై పార్టీలో చేరిన ఆయనకి జనసేన పార్టీకి సంభంధం లేదని ఆరకు పార్లమెంట్ ఇంచార్జ్ గంగులయ్య అన్నారు. శుక్రవారం అయన పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు, అభిమాను లకు తప్పుడు సంకేతాలిస్తూ రాజకీయ లబ్ధికోసం చేస్తున్న ప్రయత్నం అందరికి తెలుసు అన్నారు. రాజన్ చేపట్టే కార్యక్రమాల్లో గాని అతని యొక్క అభిప్రాయాలతో గాని జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదనే విషయాన్ని అందరూ గుర్తించాలి, పార్టీ సిద్ధాంతాలకు, ఆశయాలకు విరుద్ధంగా వెళుతున్న వ్యక్తులకు జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు ఎటువంటి సహకారం చేయకుండా సహాయనిరాకరణ చేయాలని, అలా కాకుండా సహాయాన్ని అందిస్తే అది ఖచ్చితంగా పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన అవుతుందని జనసైనికులు, నాయకులు, గమనించాలని తెలియజేస్తున్నాం అన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛ ఉన్నప్పటికీ పార్టీ నిర్ణయాలు మేరకు లోబడి మాత్రమే నడుచుకోవడమే సిద్ధాంతమని వ్యక్తిగత ఎజెండాలకు ఎక్కడా స్థానము ఉండదని తెలియజేస్తున్నామన్నారు. కిల్లో రంగారావు, అలియాస్ రాజన్‌కి జనసేనపార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం అన్నారు.

మరో విషయం గమనిస్తే, జర్ర అంకిత్ అనే వ్యక్తి జనసేనపార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న దాఖలాలు లేవు. అలాగే చురుకైన నాయకత్వం కలిగిన వ్యక్తి కాదని తెలియపరుస్తున్నాం. అలాగే వ్యక్తిగత ప్రచారం కొరకు జనసేనపార్టీ రెబల్ అభ్యర్థి అని చెప్పుకోవడమనేది మంచిది కాదు. అతనిది ఆ స్థాయి కూడా కాదని, మరొక్కమారు జనసేనపార్టీ రెబల్ అభ్యర్థినంటూ ప్రకటన చేస్తే జనసేనపార్టీ నుంచి బహిష్కరిస్తామని తెలియజేస్తున్నాం. పైన పేర్కొన్న వ్యక్తుల గురించి జనసేనపార్టీ సోషల్ మీడియా గ్రూపులలో చర్చలు గాని, కామెంట్స్ గాని చేయరాదని సూచన చేస్తున్నాం. ఈ వ్యక్తులకు సంబంధించి జనసేనపార్టీ సోషల్ మీడియాలో గ్రూప్ అడ్మిన్స్‌గా ఉన్న ప్రతి ఒక్కరు గుర్తించి రిమూవ్ చేయాల్సిందిగా తెలియజేస్తున్నాం. అలాగే వారిని బలపరిచే వ్యక్తులను కూడా రీమూవ్ చేయాలని సూచించారు. పై విషయాలు పార్టీ ప్రకటనగా భావించవలిసిందిగా తెలియపరుస్తున్నాం అన్నారు. పార్టీ లో ఉంటూ ఇతరులకు సహకారం చేస్తే అది ఖచ్చితంగా కోవర్ట్ రాజకీయాలుగా భావించి వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, అలాంటి ఆలోచన ఉన్న వ్యక్తులు తమ పద్ధతులు మార్చుకోవడం తప్పితే వేరే అవకాశం లేదని తెలియజేశారు. అలాగే మన అందరి లక్ష్యం ఎన్డియే కూటమి విజయం. జై జనసేన జై పవన్ కళ్యాణ్. ఈ కార్యక్రమంలో డా॥ వంపూరు గంగులయ్య పాడేరు జనసేనపార్టీ ఇన్చార్జ్, కిట్లంగి పద్మ జిల్లా ఉపాధ్యక్షురాలు, ఉల్లి సీతారామ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వంతల బుజ్జిబాబు చింతపల్లి మండల అధ్యక్షులు, కొయ్యం బాలరాజు గూడెం మండల అధ్యక్షులు, గూడెం లక్ష్మణ్ రావు కొయ్యూరు మండల అధ్యక్షులు, మసాడి భీమన్న జి.మాడుగుల మండల అధ్యక్షులు, నందోలి మురళి కృష్ణ పాడేరు మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.


Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED ®
HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున శుక్రవారం స్థానిక రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎన్నికల కోడ్ అమలు, కొత్త ఓటర్ల నమోదు, ప్రచార ప్రక్రియ తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రశ్నలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. కోడ్ అమల్లో అందరూ సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శారదా పై ఉన్న బ్యారేజీలను పునర్నిర్మిస్తాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శారదా నదిపై ఉన్న 11 బ్యారేజీలను (ఆనకట్టలను) పునర్నిర్మిస్తామని అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. ఆయన తుమ్మపాల బ్యారేజీని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆనకట్టల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ ఆనకట్టలు తిరిగి పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని నిర్మించి రైతులకు శారదా నీరును అందించడం జరుగుతుందన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఆనకట్టలు శిథిలావస్థకు చేరుకోవడం వల్ల నీరు వృధాగా సముద్రంలోకి పోతోందన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు ఆనకట్టలు ఈ ప్రాంతంలో నిర్మించడం జరిగిందన్నారు. నరసాపురం వద్ద నిర్మించిన ఆనకట్ట వల్ల 20,000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అదే విధంగా అధికారంలోకి రాగానే ఈ ఆనకట్టలు నిర్మిస్తామని చెప్పారు గత వైసిపి ప్రభుత్వం ఈ ఆనకట్టలు నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సీఎం రితీష్, కర్రి బాబి, రామ్ కుమార్, కరణం శ్రీను, చదరం నాగేశ్వరరావు, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగ్నేయాసియా చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణానికి పాల్పడిన వియత్నాం మహిళ




వడ్డించేవాడు మనవాడైతే అన్న సామెతను ఓ వియత్నాం మహిళ ఒంటబట్టించుకొంది. ఏకంగా బ్యాంక్‌నే గుప్పిట పెట్టుకొని ప్రజల సొమ్ముతో ఆగ్నేయాసియా చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణానికి పాల్పడింది. ఇప్పుడు ఆమెకు కోర్టు మరణశిక్ష విధించింది.

ఆమె ఓ బిలియనీర్. ఆ మహిళ తెలివితేటలు చూస్తే ఎంతటి ఆర్థిక నిపుణుడైనా కళ్లు తేలేయాల్సిందే. ప్రజల సొమ్మును కొట్టేసేందుకు ఓ బ్యాంకుపై అక్రమ మార్గాల్లో నియంత్రణ సాధించింది. ఇంకేముంది, తప్పుడు రుణపత్రాలను సమర్పించడం డబ్బు డ్రా చేసుకోవడం. ఈ రకంగా ఆ దేశ జీడీపీలో ఏకంగా 3 శాతానికి సమానమైన మొత్తాన్ని స్కాం చేసి దాదాపు బ్యాంకు సొమ్ము మొత్తం మింగేసింది. కానీ, కాలం కలిసిరాక నేరం బయటపడటంతో ఇప్పుడు అక్కడి న్యాయస్థానం మరణశిక్షను విధించింది. ఆమె పేరు ట్రూంగ్ మై లాన్. వియత్నాంలోని అత్యంత సంపన్న మహిళల్లో ఒకరు.

ట్రూంగ్ కుటుంబానికి వియత్నాంలోనే అతిపెద్ద రియల్‌ఎస్టేట్ సంస్థల్లో ఒకటైన వాన్ థిన్ ఫాట్ గ్రూప్ అనే సంస్థ ఉంది. వాస్తవానికి చైనా-వియత్నాం జాతీయురాలైన ట్రూంగ్ తొలుత తల్లితో కలిసి కాస్మొటిక్స్ వ్యాపారం చేసింది. కానీ అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వం డోయ్‌మోయ్ పేరిట 1986లో సంస్కరణలు చేపట్టింది. దీంతో 1990 నుంచి ఆమె మెల్లగా భూములు, హోటళ్లు కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. అక్కడ భూములు పూర్తిగా ప్రభుత్వం చేతిలోనే ఉంటాయి. వాటిని కొనుగోలు చేయడానికి అధికారులతో మంచి సంబంధాలు కలిగి ఉండాలి. ట్రూంగ్ ఈ మార్గంలో వేగంగా ఎదిగి 2011 నాటికి దేశంలోని సంపన్నుల్లో ఆమె ఒకరిగా నిలిచింది.

**బినామీలతో బ్యాంక్ కబ్జా**

ఇక అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఆమెకు పుష్కలంగా ఉన్నాయి. అంతేకాదు దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన 'సైగాన్ జాయింట్ స్టాక్ కమర్షియల్ బ్యాంక్'(ఎస్‌సీబీ)ను 2012 నుంచి 2022 వరకు నియంత్రించింది. వాస్తవానికి ట్రూంగ్ ఆధీనంలోని మూడు బ్యాంకులు దివాలా తీయగా వాటిని విలీనం చేసి ఎస్‌సీబీని ఏర్పాటు చేసింది. ఇక్కడే మతలబు ఉంది. ఆ దేశ చట్టాల ప్రకారం ఏ వ్యక్తికి బ్యాంక్‌లో 5 శాతానికి మించి వాటా ఉండకూడదు. దీంతో ట్రూంగ్ వందల కొద్దీ షెల్ కంపెనీలను ఏర్పాటు చేసుకొంది. డజన్ల కొద్దీ బినామీలను పెట్టుకొని బ్యాంక్‌లో 90శాతం వాటాలను వారి ద్వారా దక్కించుకొని అంతా తన గుప్పిట్లో ఉంచుకొంది.

**తప్పుడు రుణ పత్రాలు సృష్టించి**

2012 నుంచి 2017 వరకు 368 రుణాలు ఎస్‌సీబీ నుంచి ట్రూంగ్ సూచనల మేరకు జారీ అయ్యాయి. ఆ తర్వాత 2018 నుంచి 2022 వరకు మరో 916 తప్పుడు పత్రాలతో దాదాపు 12.5 బిలియన్ డాలర్లను ఆమె దారి మళ్లించింది. బ్యాంకు ఇచ్చిన మొత్తం అప్పుల్లో ఇది 93 శాతానికి సమానం. 2019-22 మధ్యలో తన డ్రైవర్‌తోనే దాదాపు 4 బిలియన్ డాలర్లను విత్‌డ్రా చేయించింది. రెండు టన్నుల బరువున్న ఆ మొత్తం నగదును తన ఇంటి బేస్‌మెంట్‌లో భద్రపర్చింది. ఈ క్రమంలో అధికారులకు ఇష్టమొచ్చినట్లు లంచాలు ఇచ్చింది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ వియత్నాం చీఫ్ ఇన్‌స్పెక్టర్‌కు 5.3 మిలియన్ డాలర్లు ముట్టజెప్పింది. ఆమె అవినీతి సొమ్ము దేశ జీడీపీలో 3 శాతానికి సమానమని నిపుణులు చెబుతున్నారు.

2022లో జాతీయస్థాయిలో అవినీతిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మొదలు పెట్టడంతో ఈమె కుంభకోణం బయటపడింది. అదే ఏడాది అక్టోబర్‌లో ట్రూంగ్ సహా మరో 80 మందిని అరెస్టు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆమె మొత్తం 44 బిలియన్ డాలర్ల (రూ.3.6 లక్షల కోట్లు) స్కామ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంది. ఆగ్నేయాసియాలోనే ఇది అతిపెద్ద స్కాం. 2,700 మంది సాక్షులు, పది రాష్ట్రాల ప్రాసిక్యూటర్లు, 200 మంది లాయర్లు ఈ కేసు విచారణలో పాల్గొన్నారు. దాదాపు ఆరు టన్నుల బరువైన 104 బాక్సుల పత్రాలను న్యాయస్థానం ఎదుట ప్రవేశపెట్టారు. 1,000 ఆస్తులను స్వాధీనం చేసుకొన్నారు. ట్రూంగ్‌కు ఇప్పుడు న్యాయ స్థానం మరణదండన విధించింది. తీర్పు ప్రకారం ఆమె 27 బిలియన్ డాలర్లు వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ, అవి ఎప్పటికీ రాకపోవచ్చని ప్రాసిక్యూటర్లు చెబుతున్నారు.

# 50 ఏళ్ళ చరిత్రను తిరగరాయాలి

## మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధను గెలిపించుకుందాం



**చీడికాడ, (విశాఖ సమాచారమ్):** గడిచిన 50 ఏళ్ల తరువాత మాడుగుల నియోజకవర్గంలో మరలా మహిళ శాసన సభ్యురాలిగా సేవలందించే అవకాశం వచ్చిందని, ప్రజల దీవెనలు ద్వారా 50 ఏళ్ళ చరిత్రను తిరగరాసే రోజు త్వరలోనే రానుందని, వైఎస్ఆర్సిపి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి తనను ఆశీర్వదించాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ కోరారు. వాలంటీర్ ద్వారా సీఎం జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి ఇంటింటికి ఎంతో మేలు చేస్తున్నారని, తన తండ్రి డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు వేసిన బాటలో తాను నడుస్తూ అందరికీ అండగా ఉంటానని, ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, తండ్రి నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ సేవలు గుర్తించి తనను ఆదరించాలని మాడుగుల కోటపై మరో సారి వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేసేలా కార్యకర్తలు కృషి చేయాలని మండలంలోని అర్జునగిరి, తురువోలు, చుక్కపల్లి, చెట్టుపల్లి, పెద గోవాడ గ్రామాల్లో నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో అనురాధ తెలిపారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు రాజాబాబు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676